# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 67 శనివారం 08-03-2025 | పేజీలు : 12 | వెల-6




## నామినేషన్ వేసిన నాగబాబు...



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

ఏపీ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారికి

నామినేషన్ పత్రాలను అందించిన నాగబాబు

నాగబాబు నామినేషన్ ను

బలపరిచిన నారా లోకేశ్

## మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా ఏపీ

మహిళా సాధికారత కోసం కట్టుబడి ఉన్నాం

అంతర్జాతీయ మహిళా పారిశ్రామికవేత్తల

సదస్సులో చంద్రబాబు

వారికి ప్రభుత్వపరంగా 45%

ప్రోత్సాహకాలు: సీఎం

2లో



## రాష్ట్రంలో 'టాటా ఎనర్జీ' భారీ పెట్టుబడులు

49 వేల కోట్లతో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి

ఎన్‌ఆర్ఈడీసీఏపీతో ఒప్పందం

పునరుత్పాదక రంగంలో 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం: మంత్రి లోకేశ్

7.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం: సీఈఓ




## ఆళ్లగడ్డ అభివృద్ధి కి పరిశ్రమలు అవసరం

మంత్రి లోకేశ్ తో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

కేసీ కెనాల్ రైతులకు నీరు అందించిన మంత్రివర్గానికి

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



## దక్షిణాదిపై కక్ష

ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిందని మోదీ ప్రతీకారం

ప్రాతినిధ్యం తగ్గించేందుకు పునర్విభజన ఆయుధం

అఖిలపక్ష సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?

1971 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలి

హిందీ జాతీయ భాష కాదు.. బలవంతంగా రుద్దొద్దు

దేశంలో రెండోస్థానంలో ఉన్న తెలుగుకు ప్రాధాన్యమేదీ?

గుజరాత్‌కు ప్రధాని బ్రాండ్ అంబాసిడర్ అయితే నేను తెలంగాణకు.. ఆయనది టెస్టు మ్యాచ్.. నాది టీ-20

ప్రధానిగా మోదీని గౌరవిస్తా.. రాజకీయంగా విభేదిస్తా

ఉచితాలు పంచడంపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలి

ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్ కంటే హైదరాబాద్ ఉత్తమం

ఇండియా టుడే కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ సీట్లు ఇచ్చిన దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని, దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని, ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్రం ఆదేశాల మేరకు కుటుంబ నియంత్రణను తాము సమగ్రంగా అమలు చేసినందుకు మూల్యం చెల్లించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు.

## నన్ను మేడం అని పిలవొద్దు: నారా భువనేశ్వరి



దత్తత తీసుకున్న కొమరువోలు గ్రామంలో పర్యటించిన భువనేశ్వరి

గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న భువనేశ్వరి

గ్రామస్తులందరూ ఒ కుటుంబంలా కలిసి ఉండాలన్న భువనేశ్వరి




## పనిహాజరులో వారిదే పైచేయి

ఉమ్మడి జిల్లాలో 8 లక్షల మందికిపైగా మహిళలకు జాబ్‌కార్డు

ఇంటి నాలుగు గోడల మధ్య నుంచి ఆమె బయటపడి కుటుంబ పోషణలో సగభాగమై శ్రమిస్తోంది. పురుషులతో సమానంగా అడుగులేస్తూ దొరికిన ప్రతీ అవకాశాన్ని వదలకుం డా దూసుకెళ్తోంది. సంక్షేమపథకాలే కాదు శ్రమైక జీవనంలో నూ ముందుంటోంది. అవకాశం ఏదైనా కావచ్చు.. అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధిలో ఆమె పాత్ర కచ్చితంగా కనిపిస్తోంది. ప్రతీ పల్లెలోనూ వలసల నివారణకు అమలులోకి తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులో



## ఒక్క రోజే?

అనర్హత వేటు తప్పించుకోనున్న గులాబీ బాస్

జగన్ తరహాలోనే బడ్జెట్ రోజు అసెంబ్లీకి కేసీఆర్

60 పనిదినాల వరకు ఇక వెళ్లకున్నా సరే

గత బడ్జెట్ సెషన్ తర్వాత కనిపించని మాజీ సీఎం

మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే రోజే వస్తారంటున్న పలువురు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగన్ తరహా ఫార్ములా ను అవలంబిస్తారనే చర్చ సాగుతోంది. అనర్హత వేటు నుంచి తప్పించుకోవాలంటే కనీసం 60 పని దినాల్లో ఒక్క రోజైనా సభకు హాజరుకావాలనే నిబంధన ఉంది. జగన్ తరహాలో ఆయన కూడా బడ్జెట్ ప్రవేశ పెట్టిన

## పోసానికి పోలీస్ కస్టడీ...

చంద్రబాబు, పవన్ పై తప్పుడు వ్యాఖ్యలు

టీడీపీ నేత ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన నరసరావుపేట పోలీసులు

కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు

రెండ్రోజుల కస్టడీ విధిస్తూ నరసరావుపేట కోర్టు ఉత్తర్వులు



టాలీవుడ్ నటుడు పోసాని కృష్ణమురళికి కేసుల సమస్యలు ఇప్పట్లో తప్పేలా లేవు. ఒక కేసులో బెయిల్ వచ్చిందని సంబర పడాలో, మరో కేసులో కస్టడీ విధించారని బాధపడాలో తెలియన విచిత్ర పరిస్థితిలో పోసాని చిక్కుకున్నారు. తాజాగా ఆయనకు నరసరావుపేట కోర్టు పోలీస్ కస్టడీ విధించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లపై పోసాని తప్పుడు వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నేత కిరణ్ ఫిర్యాదుతో పల్నాడు పోలీసులు ఇటీవల కేసు నమోదు చేయడం తెలిసిందే.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే

జనసేన కండువా కప్పుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే దొరబాబు

దొరబాబుకు సాదర స్వాగతం పలికిన పవన్ కల్యాణ్

జనసేనలోకి వచ్చిన పిఠాపురం నియోజకవర్గ ఇతర వైసీపీ నేతలు



పిఠాపురం వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పెండెం దొరబాబుకు పవన్ కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో జనసేన విప్ హరిప్రసాద్, జనసేన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్

# మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా ఏపీ

మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో పురుషులతో సమానంగా మహిళల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విజయవాడలో మహిళా పారిశ్రామికవేత్తల సంఘం.. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును సీఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. అనకాపల్లిలో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటవుతున్న తొలి గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇప్పుడు మహిళలు కూడా అపారమైన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ సంపాదనలో పురుషులను మించిపోతున్నారని తెలిపారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2023-24 ప్రకారం శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అందుకే మహిళల కోసం వర్క్ ఫ్రం హోం (ఇంటి నుంచే పని) విధానాన్ని కూడా తీసుకువస్తున్నామని తెలిపారు. మహిళలు ఇంట్లో కూర్చునే మగవాళ్ల కంటే ఎక్కువ సంపాదించే పరిస్థితులను తీసుకువస్తామని తెలిపారు.

**టాటా ఇన్నోవేషన్ సెంటర్స్ ద్వారా సహకారం** భారతీయ మహిళలు ప్రపంచంలోనే నంబర్ వన్‌గా ఉండాలనే తమ ఆకాంక్షను నిజం చేసి చూపిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళా సాధికారతకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పే మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వపరంగా 45 శాతం ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అద్భుతమైన పారిశ్రామిక పాలసీలను అమలు చేస్తున్నామని వివరించారు. వ్యాపార ఆలోచనలతో ముందుకు వచ్చే వారి ఎవరికైనా రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్స్ ద్వారా అన్ని విధాలుగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు.

**వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అనుమతులు** పరిశ్రమలను నెలకొల్పేందుకు ముందుకొచ్చే మహిళా పారిశ్రామికవేత్తలు రిజిస్ట్రేషన్లు, అనుమతుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా గంటల వ్యవధిలోనే ధ్రువపత్రాలు సెల్‌ఫోన్లకు వస్తాయని చెప్పారు. మొత్తం 1000 రకాల ప్రభుత్వ సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లోనే అందించబోతున్నట్లు చంద్రబాబు వివరించారు. 30 ఏళ్ల క్రితం వంటింటికే పరిమితమైన మహిళలకు సాధికారత కల్పించడం కోసం తాను డ్వాక్రా సంఘా లు ప్రారంభించానని చంద్రబాబు గుర్తు చేశారు. వంట చేయడానికి తన తల్లి పడిన కష్టాలే 'దీపం' పథకం ప్రారంభించడానికి తనకు స్ఫూర్తి అని తెలిపారు. ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి 'దీపం-2' పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.

**పెద్ద ఆర్మీగా మహిళా శకి** డ్వాక్రా సంఘాల్లో చేరిన సామాన్య మహిళలు కూడా నాయకత్వ లక్షణాలను పెంచుకుని ఆర్థిక స్వావలంబనతో అద్భుతాలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా, మెప్మా గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న 1.50 కోట్ల మహిళలతో అది పెద్ద ఆర్మీగా మహిళాశక్తి రూపుదిద్దుకుందని తెలిపారు. డ్వాక్రా మహిళలను ఎంఎసఎంఈల వైపునకు మళ్లించి.. వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. బ్యాంకు లింకేజీలతో స్వయం సహాయక సంఘాలకు రూ.14వేల కోట్ల మేర రుణాలు అందించేందుకు బ్యాంకులతో త్వరలోనే ఒప్పందాలు చేసుకుంటున్నామని చంద్రబాబు వెల్లడించారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శు భాకాంక్షలు చెప్పా రు. ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి, ఈ మహిళా సదస్సు కన్వీనర్ జ్యోతి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఎంపీ కేశినేని శివనాథ్, పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్, డైరెక్టర్ అభిషిక్త్ కిశోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ అభివృద్ధి కీ పరిశ్రమలు అవసరం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 7, నంది పత్రిక** అసెంబ్లీ అనంతరం ఐ టి మంత్రి నారా లోకేష్ తో ఆళ్లగడ్డ కు సంబంధించిన అభివృద్ధి కోసం, నిరుద్యోగులకు ఉపాధికోసం ఆళ్లగడ్డ కు పరిశ్రమలు కావాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆళ్లగడ్డ ప్రజలకు ప్రతి ఒక్కటి చేసి పెట్టాలని, ముఖ్యంగా ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ, యువకులు ఉండకూడదని ఆయనను కోరారు. వెంటనే స్పందించిన ఐ టి మంత్రి నారా లోకేష్ కచ్చితంగా ఆళ్లగడ్డకు ఇండస్ట్రీలు ఇస్తామని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు వచ్చేవిధంగా చూసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే అడిగిన వెంటనే కేసీ కెనాల్ కు రైతులకు నీరు అందించిన సంబంధిత మంత్రి వర్గానికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా ఎమ్మెల్యేలు అందరూ కలిసి మంత్రి నారా లోకేష్ తో సమస్యల గురించి చర్చించడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

# ఉపాధిలో నారీశక్తి

నారీమణులుకీలక పాత్ర పోషిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ చూసినా వారి సం ఖ్యాబలమే ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లాకు మంజూరైన ఉపాధి నిధులను ఖర్చు చేయడంతో వచ్చే 15శాత మెటీరియల్ కాం పొనెంట్ నిధులు దక్కించుకునేందుకు వారు ఏటా చెమటోడ్చుతున్నారు. ఫలితంగా ప్రతీ మండలానికి ఏటా కనీసం కోటి రూపాయల ఈజీఎస్ నిధులు మంజూరై పల్లె అభివృద్ధికి ఖర్చవుతున్నాయి. ఉపాధిహామీ పథకం వినియోగంలో నారీమణులు తమ శక్తి యుక్తులను ప్రదర్శించి పరోక్షం గా గ్రామాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పురుషులకంటే మహిళలు ఉపాధిహామీ పథకాన్ని అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో జరిగే ప్రతీ పనికి హాజరై అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ఏటా వేసవి సీజన్‌లో జరిగే పనులకు హాజరయ్యేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతున్నట్లు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్‌ఎంఎంఎస) గణాంకాలు చెబుతున్నాయి.

**ఉమ్మడి జిల్లాలో రూ.422కోట్ల నిధులు** గ్రామీణ ప్రాంతంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధిహామీ పథకం వర్తింపజేసేందుకు అధికారయంత్రాంగం కృషిచేస్తోంది. 2024- 25ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో రూ.422 కోట్ల నిధులను ఇప్పటికే కూలీల వేతనాల కోసం ఖర్చుచేశారు.నల్లగొండ జిల్లాలో 3,59, 768 జాబ్‌కార్డుల్లో 7,64,390 మంది కూ లీలు ఉన్నారు. 2024-25 సంవత్సరం లో ప్రతీ కుటుంబానికి 100రోజుల పని కల్పించేందుకు 82,22,218 పనిదినాలు మంజూరుకాగా, 63,8 8,894 పనిదినాలు పూర్తిచేసి రూ.193 కోట్ల నిధుల వినియోగం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 2,62,632 కుటుంబాలకు జాబ్‌కార్డులు, 5,70, 256మంది కూలీలు ఉండగా, 65,17,562 పనిదినాలకు 51,12,894 పనిదినాలు ఉపయోగించి రూ.154కోట్ల నిధులు సద్వినియోగం చేసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 1,43,220 కుటుంబాలకు జాబ్‌కార్డు, 2,85, 316మంది కూలీలు ఉండగా, 24,87,832 పనిదినాలను వినియోగించుకోగా రూ.75కోట్ల నిధులు ఖర్చుచేశారు. దీంతో ఉమ్మడి జిల్లాకు మెటీరియ ల్ కాంపొనెంట్ ఫండ్‌కింద 15శాతం ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి ప్రాతిపదికన మండలాల వారీగా ఆయా నిధులను వెచ్చించి ఈ నెలాఖరునాటికి ఖర్చు చేసేందుకు అధికారులు కృషిచేస్తున్నారు.

**మహిళా కూలీలే అధికం..** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,65,620 కుటుంబాలకు ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండగా, 15,98,127 మంది కూలీలు నమోదై ఉన్నారు. వీరిలో 7,91,620 మంది పురుషులుండగా, 8,06,507 మంది మహిళా కూలీలు ఉన్నారు. అయితే ఉపాధి హామీ పథకం పనులు ప్రధానంగా ఏప్రిల్ మాసం నుంచి ముమ్మరంగా సాగుతాయి. దీంతో ప్రతీ రోజు సగటున 3.74లక్షల మంది కూలీలు పనులకు హాజరవుతుంటారని అధికారులు చెబుతున్నారు. అందుల్లో 70శాతం మంది మహిళా కూలీలే పని ప్రదేశాలకు వస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరంతా కష్టపడడంతో దినసరి వేతనాల కింద ఉపాధి నిధుల ఖర్చు జరిగితే గ్రామాభివృద్ధికోసం 15శాతం ఉపాధిహామీ నిధులు మంజూరై సీసీరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం పక్కాభవనం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ వంటి అభివృద్ధి పనులు చక్కబడుతున్నాయి. అయితే ఉపాధి హామీపథకాన్ని వినియోగించడంలో మహిళా కూలీలు ముందుండడంతో ఈ నిధుల మంజూరు సాధ్యపడుతుండగా, గ్రామాభివృద్ధిలో నారీమణులపాత్ర పరోక్షంగా కనిపిస్తోంది.

**రూ.92కోట్ల నిధులొచ్చాయితి: శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీవో, నల్లగొండ** మెటీరియల్ కాంపొనెంట్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.92కోట్ల ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. ఉపాధిహామీ పథకం కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మంజూరైన లేబర్ బడ్జెట్‌ను 82శాతానికి పూర్తిచేయడం జరిగింది. కూలీల వేతనాల చెల్లింపు కింద ఖర్చుచేసిన నిధుల ఆధారంగా మెటీరియల్ కాంపొనెంట్ కింద 15శాతం నిధులు గ్రామాభివృద్ధికి కేటాయించడం జరుగుతోంది. ఈ వార్షిక సంవత్సరంలో ఖర్చుచేసిన ఉపాధి నిధుల ఆధారంగా రూ.32.59కోట్ల ని?ధులు ఖర్చుచేయాల్సి ఉంది. మండలానికి సగటున రూ.కోటి వరకు అభివృద్ధి నిధులు మంజూరు కాగా, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఖర్చుచేస్తున్నాం.

**మహిళా కూలీల పాత్ర కీలకమైంది: జి.తులసి, ఫీల్డ్‌అసిస్టెంట్, వేములపల్లి** ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవడంలో పురుషులకంటే మహిళా కూలీల పాత్ర కీలకంగా ఉంది. పని ప్రదేశాల్లో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతోంది. ఏటా ప్రతీ రోజు పనులకు హాజరయ్యే కూలీల్లో ఎక్కువమంది వారే ఉంటూ లేబర్ బడ్జెట్ వినియోగంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మహిళా కూలీలు కష్టపడడంతోనే కంపొనెంట్ నిధులుమంజూరై గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి.

## రాష్ట్రంలో 'టాటా ఎనర్జీ' భారీ పెట్టుబడులు

రాష్ట్రంలో రూ.49,000 కోట్ల పెట్టుబడితో పునరుత్పాదక విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు టాటా రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ)తో ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థకు భూములు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం సహకారం అందిస్తుంది. వెలగపూడి సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్ సమక్షంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈఓ, ఎండీ దీపేశ్ నందా, ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ ఎండీ కమలాకరబాబు శుక్రవారం ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా టాటాతో ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగంలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుద్పాదక శక్తి సామర్థ్యంతో ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నదే లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో క్లీన్ ఎనర్జీరంగంలో 7.5లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ధ్యేయమన్నారు. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర పునరుద్పాదక విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో గ్రీన్‌ఎనర్జీ లక్ష్యాలను అధిగమించేందుకు ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయాలని ఎన్‌ఆర్‌ఈడీసీఏపీని లోకేశ్ ఆదేశించారు.

**రాష్ట్రంతో భాగస్వామ్యం కావడం సంతోషం: టాటా** పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందని టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ సీఈవో దీపేశ్ నందా చెప్పారు. పునరుత్పాదక విద్యుత్తు రంగాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఏడు గిగావాట్ల వరకూ స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం వల్ల రాష్ట్రం పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కేంద్రంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.

**ఏఐతో పాలన మెరుగుపరుస్తాం: లోకేశ్** ఏఐ వినియోగం ద్వారా పౌర సేవలు, పాలనా సామర్థ్యాలను మెరుగుపరచుకుంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. పాలనలో సాంకేతికత వినియోగాన్ని వేగవంతం చేస్తామన్నారు. ఉండవల్లి నివాసంలో మంత్రి సమక్షంలో సాంకేతిక సహకారంపై వాద్వానీ ఫౌండేషన్ తరఫున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్‌కుమార్, ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని లోకేశ్ అన్నారు.

ఏఐ ఆధారిత పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను నిర్మించడానికి, సేవలు అందించడాన్ని మెరుగుపరచడానికి, అధునాతన డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామికశక్తిని తయారు చేయడానికి వాద్వానీ ఫౌండేషన్ సహకరిస్తుందని వెల్లడించారు. ఏఐతో పాలనలో పరివర్తన తీసుకురావడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని వాద్వానీ ఫౌండేషన్ అధికారి ప్రకాశ్ కుమార్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంచడం ద్వారా వేగవంతమైన సేవలు అందుతాయన్నారు. డిజిటల్ లెర్నింగ్‌లో భాగంగా అత్యా?ధునిక ఏఐ కోర్సులు అందిస్తామన్నారు.

## దక్షిణాదిపై కక్ష

పునర్విభజనతో దక్షిణాది మాత్రమే కాకుండా పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా నష్టపోతాయని, రాజస్థాన్, బిహార్, యూపీ వంటి బీమారు రాష్ట్రాలు ఎక్కువ ప్రయోజనాలు పొందుతాయని తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. దక్షిణాది ప్రాతినిధ్యాన్ని తగ్గించేందుకే పునర్విభజన చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రో రేటా ప్రకారం చేసినా ఇదే పరిస్థితి నెలకొంటుందని వివరించారు. "ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ప్రో రేటా ప్రకారం 50 శాతం సీట్లు పెంచాలని అనుకుంటే అక్కడ 120కి పెరుగుతాయి. అదే సమయంలో, తమిళనాడులో ప్రస్తుతం 39 సీట్లున్నాయి. అక్కడ 50 శాతం చొప్పున పెంచితే 60 సీట్లు అవుతాయి. ప్రస్తుతం ఆ రెండు రాష్ట్రాల్లోని అసెంబ్లీ సీట్ల మధ్య తేడా 40 మాత్రమే. కానీ, ప్రో రేటా ప్రకారం సీట్లను పెంచితే ఈ తేడా ఏకంగా 60కి చేరుతుంది. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. దక్షిణాదిలో ప్రస్తుతం 126 లోక్‌సభ సీట్లు ఉన్నాయని, ఇక్కడ 50 శాతం పెంచితే గరిష్ఠంగా 62 పెరుగుతాయని.. మొత్తంమీద 185 సీట్లకు దాటదని వివరించారు. దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని, మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఆ పార్టీకి వచ్చిన 240 సీట్లలో ఇక్కడ గెలిచింది కేవలం 29 సీట్లు మాత్రమేనని గుర్తు చేశారు. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని ఆరోపించారు. అందరికీ మంచి జరగాలని ఉంటే అఖిలపక్ష సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని నిలదీశారు. ప్రభుత్వపరమైన నిర్ణయాన్ని అధికారులపై ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలను పిలిచి చర్చించాలని డిమాండ్ చేశారు. కుటుంబ నియంత్రణ విధానానికి ముందు 1971 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారుగా అని ప్రశ్నించగా.. "30ఏళ్ల తర్వాత పునర్విభజన చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలూ పెరుగుతాయి" అంటూ నవ్వులు పూయించారు. హిందీ ఈ దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష మాత్రమేనని, అది జాతీయ భాష కానేకాదని రేవంత్ చెప్పారు. హిందీని బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, ఎవరైనా ఏ భాషనైనా నేర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. "హిందీ తర్వాత అత్యధికంగా తెలుగు, బెంగాలీ భాషలు మాట్లాడే వారున్నారు. మరి, తెలుగుకు ఎంతమేర ప్రాధాన్యం ఇస్తున్నారు? సివిల్స్ పరీక్షల్లో తెలుగు ఎందుకు లేదు!?" అని ప్రశ్నించారు.

**ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు 'నైస్'** సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగించి, వారిని బలహీనపరిచి ఎన్నికల్లో బీజేపీ గెలుస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యార్థి, యువజన, మహిళ తదితర సంఘాలు కాంగ్రెసకు అనుబంధ సంస్థలైతే.. ఈడీ, సీబీఐ, ఐటీలు బీజేపీకి అనుబంధ సంస్థలని ఎద్దేవా చేశారు. నార్కోటిక్స్, ఐటీ, సీబీఐ, ఈడీ సంస్థలను రేవంత్ రెడ్డి 'నైస్'గా అభివర్ణించారు. ప్రత్యర్థులను ఐస్ చేసేందుకు నైస్‌ను ప్రయోగిస్తున్నారని అన్నారు.

**మోదీది టెస్టు మ్యాచ్.. నాది 20-20** ప్రధాని మోదీది టెస్టు మ్యాచ్ అని, తనది 20 - 20 మ్యాచ్ అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. "గుజరాత్ నమూనాకు కాలం చెల్లింది. ఇప్పుడిక తెలంగాణ నమూనానే దేశానికి ఆదర్శం. తెలంగాణ నమూనా ముందు గుజరాత్ నమూనా ఎందుకూ పనికి రాదు. గుజరాత్‌కు మోదీ బ్రాండ్ అంబాసిడర్ అయితే, తెలంగాణకు నేనే బ్రాండ్ అంబాసిడర్" అని అన్నారు. గిఫ్టు సిటీ పేరుతో కేవలం గుజరాత్‌నే అభివృద్ధి చేయాలని మోదీ అనుకుంటున్నారని, అక్కడ కల్పించిన రాయితీలను ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో విదేశీ పెట్టుబడులకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదన్నారు. అన్ని పెట్టుబడులు గుజరాత్‌కే తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు అహ్మదాబాద్‌లో ఎక్కడున్నాయని నిలదీశారు. హైదరాబాద్‌లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని ప్రారంభించామని, అది ఐదేళ్లలో ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా రూపుదిద్దుకుంటుందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి ఫలానా వ్యక్తి కారణమంటే తాను అంగీకరించబోనని, బ్రిటిష్ వారు, కులీ కుతుబ్ షా, నిజాం నుంచి మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి ఇలా ప్రతి ఒక్కరూ హైదరాబాద్ అభివృద్ధికి కారణమయ్యారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు, ఓబీసీలకు కాంగ్రెస్ పార్టీయే రిజర్వేషన్లు కల్పించిందని, ఇప్పుడు ఓబీసీలకు వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని తాము భావిస్తున్నామని తెలిపారు. వాళ్ల డిమాండ్ సరైనప్పుడు ఇవ్వడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. ప్రతి మత విశ్వాసాన్ని తాము గౌరవిస్తున్నామని, తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నామని ఓ ప్రశ్నకు జవాబిచ్చారు. "దేశ ప్రధానిగా మోదీకి ఇవ్వాల్సిన గౌరవం ఇస్తా. తెలంగాణకు సీఎంగా రాష్ట్రానికి కావాల్సినవి డిమాండ్ చేస్తా. అది నా హక్కు.. బాధ్యత. కాంగ్రెస్ ప్రతినిధిగా బీజేపీతో రాజకీయంగా విభేదిస్తా" అని అన్నారు. మోదీకి, తనకు మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని, మోదీని వ్యక్తిగా కాకుండా విధానపరంగానే తాను వ్యతిరేకిస్తున్నానని వివరించారు.

**ఉచితాలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి** కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కేవలం రూ69 వేల కోట్లు మాత్రమే అప్పు ఉండేదని, పదేళ్లలో రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. అయినా, ప్రజలకు ఇచ్చిన హామీలను తాము నెరవేరుస్తున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.21 వేల కోట్లు రైతులకు అందించామన్నారు. రుణ భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఉచితాలు పంచడంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, అది తన ఒక్కడి సమస్య కాదని చెప్పారు. మోదీ కూడా ఢిల్లీలో అనేక గ్యారెంటీలు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ ఉచితాల కారణంగా నిజానికి మౌలిక సదుపాయాలపై రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఒలింపిక్స్‌కు హైదరాబాద్ అత్యుత్తమ నగరం** హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాల్సిందిగా క్రీడా మంత్రి మాండవీయకు తాను వినతిపత్రం సమర్పించానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒలింపిక్స్ నిర్వహణకు హైదరాబాద్ అత్యుత్తమ నగరమని చెప్పారు. ఎన్నో అంతర్జాతీయ క్రీడలను హైదరాబాద్‌లో నిర్వహించామని, ఇక్కడ ఉన్నన్ని మౌలిక సదుపాయాలు ఎక్కడా లేవని చెప్పారు. ఒలింపిక్స్‌లో పాల్గొన్న సానియా మీర్జా, పీవీ సింధు, నిఖత్ జరీన్ హైదరాబాద్‌కు చెందిన వారేనని గుర్తు చేశారు. అలాంటి హైదరాబాద్‌ను కాదని మోదీ అహ్మదాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించాలని చూస్తున్నారని ఆరోపించారు.

**కాంగ్రెసలో ప్రజాస్వామ్యం ఎక్కువ**

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం ఎక్కువ కావడం బలహీనతేనని రేవంత్ అంగీకరించారు. ఐదు సార్లు రాజ్యసభ సీటు వచ్చినా.. ఆరోసారి రాలేదని బహిరంగంగా విమర్శిస్తారని, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తారని ఎద్దేవా చేశారు. బీజేపీలో ఆడ్వాణీ, మురళీ మనోహర్ జోషి వంటి నేతలను పక్కన పెట్టినా అడిగేవాళ్లు లేరన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం చెబితే.. అదానీ నిధులను తాను వెనక్కి ఇవ్వలేదని, ప్రతిపక్షాలు నిందలు వేసినందుకే ఆ పని చేశానని చెప్పారు. కుంభమేళాను తాను వ్యతిరేకించలేదని, తన కుటుంబ సభ్యులు కుంభమేళాకు వెళ్లారని చెప్పారు. అయితే, భద్రాద్రిలో పురాతనమైన రామ మందిరం ఉందని, దానికి మోదీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

## బీఎడ్ పేపర్ లీక్... పరీక్ష రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షా పత్రం లీకేజి అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్?మెంట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం నిర్ణీత సమయానికి అరగంట ముందే లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించారు. పేపర్ లీక్ పై విచారణ నిర్వహించాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షను రద్దు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులకు నిర్దేశించారు.




## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే

శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కాగా, పెండెం దొరబాబుతో పాటు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ఇతర వైసీపీ నేతలు కూడా జనసేన పార్టీలోకి వచ్చారు. వారికి నాదెండ్ల మనోహర్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఇవాళ జనసేనలో చేరిన వారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, గొల్లప్రోలు మార్కెట్ కమిటీ చైర్మన్ మొగిలి వీర వెంకట సత్యనారాయణ కూడా ఉన్నారు.

## వైసీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలీకాన్ఫరెన్స్... కీలక సూచనలు




వైసీపీ ముఖ్యనేతలతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పార్టీ అధినేత జగన్ నిర్ణయం మేరకు ఈ నెల 12న నిర్వహించే ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. లక్షలాది మంది విద్యార్థులు, యువతను మోసగించిన కూటమి ప్రభుత్వంపై శాంతియుతంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. పార్టీ కేడర్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. అదే రోజున వైసీపీ ఆవిర్భావ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఫీజు పోరు కార్యక్రమం సందర్భంగా వైసీపీ కేడర్ ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్లకు మెమోరాండం అందించాలని సజ్జల తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని... ఈ వేడుకల్లో మన పార్టీపై ప్రజాభిమానం ఏమాత్రం తగ్గలేదనేది వెల్లడవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉదయన్నే పూర్తి చేసుకుని... ఆ తర్వాత ఫీజు పోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వైసీపీ జెండా ఎగరాలని చెప్పారు.

# మహిళల దినోత్సవం సందర్భంగా..మహిళలు మహా రాణులు



"యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అన్నారు పెద్దలు. ఆడవాళ్ళకు గౌరవం ఉన్నచోట దేవతలు విహరిస్తారు అని దీని అర్థం.వేద కాలం నాడు మహిళకే అగ్రస్థానం. ఇంటి పెత్తనం మహిళలే. అన్ని విషయాలలో స్త్రీ మాటే వేదం. ఆనాడు పురుషులతో సమంగా చదువుకున్న వారూ ఉన్నారు. శాస్త్ర విషయాలు వాదించి నెగ్గినవారూ ఉన్నారు.మధ్యలో కొన్ని మూఢ నమ్మకాలు, చాదస్తాలు మహిళా స్థానాన్ని కిందికి దిగజార్చారు. ఆడవారికి చదువుకోవడం తగదన్నారు. అనేక రకాల ఎన్నో నిర్బంధాలు. ఈ విధంగా సంకెళ్ళలో చిక్కుకున్న అతివ అబల అన్నారు. ఆడవాళ్ళు అంటే ఇంట్లో వంట చేయడం వరకే అని హద్దులు గీచారు. దీని ఫలితంగా ఆడవాళ్ళు వంటింటికే పరిమితమైయ్యారు. అనేకమైన దురాచారాలకు బలిపశువులయ్యారు. కొన్నాళ్ళు కన్యాశుల్కం సమస్య పీడించింది. వరకట్నం యిబ్బంది పెడుతోంది. అయితే క్రమంగా మళ్ళీ ఆడవాళ్ళు అన్నిట్లో రాణిస్తున్నారు. ఆంక్షల సంకెళ్ళు తెంచుకొని అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారు. దేశానికి ప్రధానమంత్రులయ్యారు, అవుతున్నారు.దేశాధ్యక్షులవుతున్నారు. అంతరిక్షానికి వెళ్తున్నారు. ఒకప్పుడు కేవలం మగవాళ్ళే చేయదగ్గ పనులన్నింటినీ ఈనాడు ఆడవాళ్ళు చేస్తున్నారు. ఎన్నో రంగాలలో ఆడవాళ్ళు మరింత ముందుకు సాగుతున్నారు. ఈ ప్రగతిని చూసే ఒక సినిమా కవి – " లేచింది మహిళా లోకం – నిద్ర చేచింది మహిళా లోకం – దద్దరిల్లింది పురుష ప్రపంచం" అన్నాడు. అంతకు ముందే ఇంకో పాత కవి "ముదితల్ నేర్వగరాని విద్య కలదే? ముద్దార నేర్పించినన్" అన్నాడు.అటువంటి మహిళలను అంతా మెచ్చుకోవలసిందే, ఆచరించవలసినదే. అటువంటి మెచ్చుకోతగ్గ మహిళలు కొంతమందిని ఈ దిగువనుదహరించటం జరిగింది.ఈ మహిళల చరిత్రలు మరింతమందికి మరింత ప్రేరణ కలిగిస్తాయి అనుటలో సందేహం లేదు.ముఖ్యంగా మహిళలు మరింత ఉత్తేజాన్ని పొందాలి. అప్పుడే తల్లి ఋణం తీర్చుకున్న తృప్తి కలుగుతుంది. ఈ ఆదర్శ మహిళలను ఆదర్శంగా తీసుకుని ప్రతిఒక్కరు విజయపథం వైపు పయనించాలి.ఆడవాళ్ళు చదువుకుంటే ఎన్ని అద్భుతాలు చేయవచ్చు.! మగవాడి చదువు అతనికే పరిమితం కానీ ఆడవాళ్ళ చదువు ఇంటింటి వెలుగు!అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు.ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు, ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, ఈ ఆచరణ వివిధ దేశాలు ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతిలో మిళితమైంది. కొన్ని ప్రాంతాలలో ఈ దినానికి రాజకీయ రంగు పోయి, పురుషులు స్త్రీలకు గల ప్రేమను వ్యక్తపరిచే విధంగా అనగా మాతృమూర్తుల దినోత్సవం, వాలెంటీన్స్ దినోత్సవం లాగా మారిపోయింది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరించి ఆచరిస్తారు.

**1.జాతీయోద్యమం : సరోజినీ నాయుడు** ఈమె క్రీ.శ. 1879 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 13 వ తేదీన హైదరాబాద్లో జన్మించారు. తండ్రి డా. అఘోరనాథ్ చటోపాధ్యాయా, తల్లి వరద సుందరి అఘోరనాథ్ చటోపాధ్యాయ హైదరాబాదు కళాశాలకి.మొట్టమొదటి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసారు. తల్లి వరదాదేవి చక్కని రచయిత్రి. చిన్నతనం నుంచీ ఆమె బెంగాలీ భాషలో చక్కని కావ్యాలు, కథలు వ్రాయడం జరిగింది.

సరోజినీ నాయుడు సద్ వంశంలో జన్మించటం వలనా, తల్లి దండ్రులు విద్యాధికులవటం వలన, ఆమెలో చిన్నతనం నుంచే కార్యదీక్షా, పట్టుదలా, విద్యపై తిరుగులేని సదభిప్రాయాలు ఏర్పడటం జరిగింది. ఏది చూసినా, ఎవరి మాటలు విన్నా పట్టించుకోకుండా తమ ఆలోచనల్లో తాముంటారు చాలా మంది. కొందరు ఆ విధంగా కాక బాల్యం నుంచి ప్రతి విషయంలోనూ కుతూహలం కనబరచి ఏది, ఏమిటో తెలుసుకొనే వరకూ విశ్రమించరు. రెండవ కోవకు చెందిన మేధావి సరోజినీ నాయుడు. ఆమె పన్నెండవ ఏట మద్రాసు విశ్వవిద్యాలయంలో మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల అంకిత భావం మనం అర్థం చేసుకోవచ్చు. చాలా మంది విద్యార్థులు నిత్యం పాఠశాలలకు వెళుతూ, విద్య యందు దృష్టి నుంచక, గురువులు చెప్పే పాఠాలు కాలక్షేపానికి భావిస్తూ, గురువులను, సాటి విద్యార్థులనూ ఆవహేళన చేస్తూ కాలం విలువ తెలియక ప్రవర్తించి, జీవితంలో అడుగు పెట్టి సాధక, బాధకాలు ఎదురయ్యాక వృథా చేసిన కాలం గురించి బాధపడుతుంటారు. అటువంటి వారందరికీ శ్రీమతి సరోజినీ నాయుడు నిజంగా ఆదర్శమూర్తి.భారత దేశ మొదటి మహిళా గవర్నరుగా సరోజిని నాయుడు చరిత్రకెక్కారు.

**2.రాజకీయ రంగము: ఇందిరాగాంధీ** మోతీలాల్ నెహ్రూ పేరుమోసిన న్యాయవాది. సంపదలకు నెలవైన ఆ ఇంటికి మోతీలాల్ ఇంగ్లీషు స్నేహితులు, స్వదేశీ స్నేహితులు వస్తూ పోతూ ఉండేవారు. అతని కుమారుడు జవహర్లాల్ నెహ్రూ, కోడలు కమలా నెహ్రూ. కమలా నెహ్రూ సాంప్రదాయక కాశ్మీరీ బ్రాహ్మణ కుటుంబం నుంచి రావడం వల్ల అత్తవారింటికి అలవాటు పడటానికి మొదట్లో కొంచెం ఇబ్బంది పడింది. మోతీలాల్ కుటుంబంలోని వారు నవీన సంప్రదాయానికి అలవాటు పడినవారు.ఇందిరా ప్రియదర్శిని 1917, నవంబర్ 19 తేదీన జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ ల ఏకైక సంతానంగా అలహాబాదులోని ఆనంద్ భవన్ లో జన్మించింది. ఆమె మోతీలాల్ నెహ్రూకు మనుమరాలు. మోతీలాల్కు మనుమరాలంటే చాలా ఇష్టం. అప్పటికే ఆయన నేషనల్ కాంగ్రెస్ సభ్యునిగా ఉన్నాడు. అయినా తన వృత్తిని వదలలేదు. 1919లో పంజాబ్ లోని వైశాఖీ పండుగ జరుగుతున్న తరుణంలో బ్రిటిష్ వారు జలియన్ వాలా బాగ్లో జరిపిన మారణకాండలో కొన్ని వేలమంది బలయ్యారు. ఈ సంఘటన మోతీలాల్ హృదయాన్ని కదిలించి వేసింది. వెంటనే తన వృత్తిని వదిలిపెట్టాడు. తన వద్ద ఉన్న ఖరీదైన విదేశీ వస్తులనన్నింటినీ తగులబెట్టాడు. ఖద్దరు దుస్తులను మాత్రమే ధరించడం మొదలు పెట్టాడు. తన కుమార్తెకు కాన్వెంట్ స్కూలు మానిపించాడు.ఇలాంటి తరుణంలో మోహన్దాస్ కరంచంద్ గాంధీ వారి ఇంటికి వచ్చాడు. నెహ్రూతో చాలా సేపు మాట్లాడాడు. ఇందిరకు వారు మాట్లాడుకున్నది ఏమిటో అర్థం కాకపోయినా ఇంటిలో జరిగే మార్పులకు ఒక చిన్ని ప్రేక్షకురాలిగా ఉంది. అది మొదలు వారి ఇల్లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనే వీరులకు తమ కార్యక్రమాలను రూపొందించుకునే కేంద్రంగా మారింది. ఆమె తల్లి, తండ్రి ఇద్దరూ స్వాంతంత్ర్యం కోసం కదనరంగంలోకి దూకారు. చిన్నారి ఇందిర సైతం తన విదేశీ బొమ్మలను వదిలివేసింది. ఇప్పటి దాకా భోగ భాగ్యాలకు అలవాటు పడిన నెహ్రూలు కష్టాలను కోరి ఆహ్వానించినా ఆ కష్టాలను ధైర్యంగా ఎదురీది స్వతంత్ర భారత చరిత్రలో వారికి ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. వారి వంశానికి ఎనలేని కీర్తిని సంపాదించుకున్నారు. ఇందిర ఎన్నో సంవత్సరాలపాటు నెహ్రూగారి వెనుకనే ఉన్నా, అనుకోని విధంగా తన రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టింది. ఇది ఆమె ప్రమేయం లేకుండానే జరిగిపోయింది. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలోను, తండ్రి రాలేక పోయిన సభలలో ఆమె మాట్లాడవలసి వచ్చేది. ఆమె ఉపన్యాసం, ముఖ్యంగా ఖంగుమని మోగే కంఠస్వరం, సామాన్యులలో కలిసిపోయే ఆమె స్వభావం అందరినీ ఆకట్టుకునేవి. ఇది గమనించిన కాంగ్రెస్ కార్యకర్తలు ఆమెను 1959 ఫిబ్రవరి 2 న భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. సెప్టెంబరు 8న ఆమె భర్త ఫిరోజ్ గాంధీ మరణించాడు. ఇది ఆమెలో అభద్రతా భావాన్ని కలుగజేసింది. అయితే పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను నిర్వహించడం, భర్త మరణం వలన ఏర్పడిన ఒంటరితనం ఆమె మౌనాన్ని పెంచడంతో పాటు, ఆమెకు జీవితం పట్ల అవగాహనను, ఆత్మస్థైర్యాన్ని కూడా పెంచింది. నెమ్మదిగా నెహ్రూగారి స్నేహితులతోను, రాజకీయ నాయకులతోనూ సంభాషణలలో పాల్గొనడం ప్రారంభించింది.

**3.విద్యారంగం: సావిత్రి భాయి పూలె** భారత మహిళ చైతన్యానికి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి తాడిత పీడిత ప్రజల అభివృద్ధి కొరకు భర్త జ్యోతిరావు పూలే తో కలిసి పని.చేశారు 1831 జనవరి 3. తేదీన నై గావ్ అనే గ్రామంలో ఆమె జన్మించారు తొమ్మిదవ యేట పన్నెండేళ్ల జ్యోతిరావు పూలే తో 1840లో వివాహం జరిగింది నిరక్షరాస్యులైన సావిత్రి భాయ్ కి భర్త జ్యోతిరావ్ పూలే చదువు నేర్పించి మొదటి గురువు అయ్యారు 1948 లో భర్త జ్యోతిరావు పూలే తో కలిసి అనగారిన వర్గాల బాలికల కోసం పూణేలో కేవలం.9 తొమ్మిది మంది బాలికలతో మొదటి పాఠశాలను ప్రారంభించారు ఈ క్రమంలో వారు గృహ బహిష్కరణకు భౌతిక దాడులకు అవమానాలకు గురయ్యారు మహాత్మా జ్యోతి రావుపూలే ఈ పాఠశాలకు ప్రిన్సిపాల్ మొట్టమొదటి అధ్యాపకురాలు సావిత్రి బాయ్ పూలే మార్చి 15న మహర్ వాడలో డేట్ అఫ్ బర్త్ డే ప్రారంభించిన కో–ఎడ్యుకేషన్ స్కూలులో సావిత్రి బాయ్ పని చేసింది 1849 నిమ్న వర్గాలకు చదువు నేర్పేందుకు దంపతులిరువురు ఇండ్లు విడి వచ్చారు1852 మహిళ సేవ మండల్ స్థాపించి ఏర్పాటు చేశారు 1873 లో మహాత్మా జ్యోతిరావు పూలే కలిసి సత్యశోధక్ సంస్థను ప్రారంభించి బాల్య వివాహాలకు మూఢనమ్మకాలకు సతిసహగమనం వ్యతిరేకంగా మహిళలకే ఆదర్శమూర్తిగా నిలిచిన శ్రీమతి సావిత్రిబాయి పూలే ఆదర్శ గురువుగా మహిళా ఉపాధ్యాయురాలు గా ఎన్నో సేవలు చేశారని వారి అడుగుజాడల్లో మనమందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్ బి బి సూరి బి గీతాంజలి లక్ష్మీదేవి ఉపాధ్యాయులు గౌరీ మేడం శ్యామల మేడం నాగరాజు సార్ గారు చంద్రశేఖర్ గారు తదితరులు పాల్గొన్నారు

**4.కళారంగం: సుబ్బలక్ష్మి** తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో న్యాయవాది సుబ్రహ్మణ్య అయ్యర్, వీణావాద్య విద్యాంసురాలు షణ్ముఖవడివు అమ్మాళ్ కు 1916 సెప్టెంబర్ 16 న జన్మించింది. చిన్నప్పుడు ఆమెను ముద్దుగా కుంజమ్మ అని పిలిచేవారు.తల్లి ఆమె ఆది గురువు. పదేళ్ళ ప్రాయం నుంచే సంగీత ప్రస్థానం ప్రారంభమైంది. అయితే ఆమెలో భక్తితత్వానికి బీజం వేసింది మాత్రం ఆమె తండ్రి అయ్యర్. సుబ్బులక్ష్మి శుద్ధ సంప్రదాయ కుటుంబంలో జన్మించింది కనుక తన జీవితకాలమంతా ఆమె భారతీయ సంప్రదాయాన్ని, సంస్కారాన్ని అమితంగా ప్రేమించింది. బాల్యంలో పాఠశాలలో అకారణంగా టీచరు కొట్టడంతో చిన్నతనంలోనే బడికి వెళ్ళడం మానేసిన సుబ్బులక్ష్మి తన అక్క, అన్నదమ్ములతో కలసి సంగీత సాధన చేసి, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వద్ద సంగీతంలో శిక్షణ పొంది తన ప్రతిభకు స్పష్టమైన రూపునిచ్చి, తదనంతర కాలంలో జాతి గర్వించతగ్గ అంతర్జాతీయ సంగీత సామ్రాజ్ఞిగా ఎదిగింది. 1926 లో 10 సంవత్సరాల వయసులో గుడిలో పాటలు పాడడంతో తన తొలి సంగీత ప్రదర్శన మొదలైంది. నాటి నుండి సంగీత ప్రియులను తన మధుర స్వరంతో సంగీతంలో ఓలలాడిస్తూనే ఉంది. అప్పుడే తను మొట్టమొదటిసారిగా హెచ్.ఎం.వి కోసం ఆల్బమ్ అందించింది.

**5. సేవా రంగం: మల్లాది సుబ్బలక్ష్మి** సుబ్బమ్మ 1924, ఆగస్టు 2 వ తేదీ న గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పోతార్లంకలో జన్మించారు. "కేవలం పిల్లల్ని కంటూ, ఇంటి పనులు చేసుకొంటూ, అత్తమామల అదుపాజ్ఞలలో జీవించడమే నా కర్తవ్యమా?" అని ప్రశ్నించిన స్త్రీవాది. కుల నిర్మూలన, ఛాందస వ్యతిరేక పోరాటం, మూఢవిశ్వాస నిర్మూలన, స్త్రీ జనోద్ధరణ, కుటుంబ నియంత్రణ, స్త్రీ విద్యకోసం కృషి చేశారు.ఆచార్య సి.నారాయణరెడ్డి ఈమెను గురించి "వాలునుబట్టి గాలిని బట్టి సాగిపోయిన వ్యక్తికాదు" అన్నారు. ఈవిడకు బాపట్ల వాస్తవ్యులైన మల్లాది వెంకట రామమూర్తితో వివాహం జరిగింది. వీరికి నలుగురు పిల్లలు. ఈవిడ చదువుకోవడానికి అత్తమామలు వ్యతిరేకించారు. కానీ, భర్త సహకారంతో ఇంట్లోనే విద్య నేర్చి మెట్రిక్కి కట్టారు. వరుసగా పి.యు.సి., బి.ఎ., కూడా చదివి, కుటుంబ నియంత్రణ ప్రచారకురాలిగా కొన్నేళ్లు ఉద్యోగం చేశారు.బాపట్లలో అయిదేళ్లు స్త్రీ హితైషిణీ మండలి కార్యదర్శిగా, బాలికా పాఠశాలకు మేనేజరుగా, శారదా మహిళా విజ్ఞాన సమితికి అధ్యక్షురాలిగా పనిచేస్తూ ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో దిగారు. 1970లో విజయవాడలో వికాసం అనే పత్రిక స్థాపించి పదేళ్లు నడిపారు. ఫిలిం సొసైటీకి ఛైర్మన్ అయ్యారు. 1978లో లండన్లో జరిగిన ప్రపంచ హ్యూమనిస్టు సభల్లో పాల్గొన్నారు. 1980లో మహిళాభ్యుదయం అనే సంస్థను స్థాపించారు. అభ్యుదయ వివాహ వేదిక ద్వారా అతి తక్కువ ఖర్చుతో రెండు దండలు, రెండు ఫొటోలతో ఆదర్శ వివాహాలు జరిపించారు.మహిళాభ్యుదయ గ్రంథాలయం, కుటుంబ సలహా కేంద్రం, స్త్రీ విమోచన శిక్షణ కేంద్రం, వరకట్న హింసల దర్యాప్తు సంఘం, స్త్రీల హక్కుల పరిరక్షణ కేంద్రం, శ్రామిక మహిళాసేవ, సుబ్బమ్మ షెల్టర్, మల్లాది సుబ్బమ్మ ట్రస్టు ద్వారా మహిళలకు సేవ చేశారు. "వికాసం" తర్వాత "స్త్రీ స్వేచ్ఛ" అనే మాస పత్రికకు సంపాదకురాలిగా ఉన్నారు. మహిళాభ్యుదయ పురస్కారం' నెలకొల్పారు. 1979 నుంచీ ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘానికీ, 1989 నుంచీ అఖిలభారత హేతువాద సంఘానికీ ఉపాధ్యక్షులుగా ఉన్నారు. అరవైకి పైగా రచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్లో మహిళోద్యమం– మహిళా సంఘాలు 1960–1993 అనే పుస్తకం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ గ్రంథం అవార్డు పొందింది. సంఘసేవకు గాను ఎమ్.ఎ.థావుస్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అవార్డుపొందారు. మల్లాది సుబ్బమ్మ మహిళా ఒకేషనల్ జూనియర్ కళాశాల ను 2000లో ప్రారంభించారు. ఆమె తన యావదాస్తిని 'మల్లాది సుబ్బమ్మ ట్రస్టు'కి రిజిస్టరు చేసారు.

**6.అంతరిక్ష రంగం: కల్పనా చావ్లా** కల్పనా చావ్లా భారత దేశంలోని హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ పట్టణంలో 1962 మార్చి 17 న జన్మించింది. ఆమె పాఠశాలలో చేరినప్పుడు రికార్డుల ప్రకారం అధికార జన్మదినం జూలై 1 1961కి మార్చారు. తల్లిదండ్రులకు ఈమె చివరి సంతానం.సునీత, దీప, సంజయ్ ల తర్వాత ఈమె జన్మించారు. ఇంట్లో అందరూ ముద్దుగా "మోంటు" అని పిలుచుకొనే కల్పనా చావ్లా కులీన కుటుంబంలో పుట్టలేదు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగారు. పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. చిన్నగా టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బు కోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రే కారణం. "పరిస్థితులు ఎలాగున్నా... కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకుకపోయాయి. అందుకు నాన్నే కారణం." అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత జరిగిన ముఖాముఖి లో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావితమయిందీ కల్పన వివరించారు.

**7.క్రీడారంగం:ద్యుతీచంద్** ఒడిశాలోని ఓ మారుమూల గ్రామం గోపాల్ పూర్ ద్యుతీచంద్ స్వస్థలం. చాలా పేద కుటుంబం. తల్లి, తండ్రి ఇద్దరూ చేనేత పని చేసేవారు. ఇద్దరూ కలిసి పనిచేసినా నెలకు రెండువేల రూపాయలు కూడా వచ్చేవి కావు. ఏడుగురు పిల్లలు... వారినెలా పోషించాలో తెలియదు. చిన్న మట్టి గుడిసెలో నివాసం. టాయిలెట్ సౌకర్యం కూడా లేదు. ద్యుతీకి నాలుగేళ్ల వయసులో పరుగంటే ఏంటో తెలిసింది. ఆమె అక్క సరస్వతికి పరుగు పందేల్లో పాల్గొనడం ఇష్టం. ప్రాక్టీస్ కోసం ఎవరూ తోడు లేరు. కాబట్టి తనకన్నా పదేళ్లు చిన్నదే అయినా తన చెల్లి ద్యుతీని తోడు తీసుకెళ్లేది. కాళ్లకు చెప్పులు లేకుండా బురదలో, ఇసుకలో, మట్టిరోడ్లపై పరుగు తీసేది. ద్యుతీకి ఏడేళ్ల వయసు వచ్చాక తల్లిదండ్రులు తిట్టారు. వెళ్లి చేనేత పని నేర్చుకోక ఈ పరుగులు ఎందుకని కోప్పడ్డారు. కానీ సరస్వతి ఒప్పుకోలేదు. తన చెల్లిలో అద్భుతమైన నైపుణ్యం ఉందని ఆమె గుర్తించింది. అప్పటికి సరస్వతి మారథాన్లో పాల్గొని బహుమతులు తెచ్చి ఇంట్లో ఇస్తోంది. అందుకని సరస్వతి మాటకు తల్లిదండ్రులు ఎదురు చెప్పలేదు. తర్వాతి రోజు తన చెల్లిని తీసుకుని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణానికి వెళ్లింది సరస్వతి. అక్కడ ఒక జత బూట్లు కొని చెల్లికి ఇచ్చింది. తిరిగి ఇంటికి బస్లో వస్తున్నప్పుడు ఏడేళ్ల ద్యుతీ అడిగింది. 'ఈ బూట్లతో పరిగెడితే ఏం వస్తుంది?' ఏడేళ్ల ద్యుతీ అమాయకపు ప్రశ్న అది. దానికి సరస్వతి అద్భుతమైన సమాధానం చెప్పింది. 'ఇలా కోళ్లతో, సామాన్లతో నిండిన బస్ ఎక్కాల్సిన పని ఉండదు. విమానం ఎక్కి విదేశాలకు వెళ్లి రావచ్చు ' .అంతే! ఆ చిన్నారికి ఆ క్షణమే ఓ అందమైన భవిష్యత్ కనిపించింది. మూడేళ్లు అక్క శిక్షణలో రాటుదేలిన తర్వాత ద్యుతీకి 2006లో ప్రభుత్వ శిక్షణ కేంద్రంలో అవకాశం వచ్చింది. అక్కడ ఆహారం ఉంది, టాయిలెట్స్ ఉన్నాయి, శిక్షణ ఉంది. అంతేకాదు... తాను ఏదైనా ప్రై జ్మనీ గెలిస్తే ఇంటికి పంపొచ్చు.. ద్యుతీలో పట్టుదల పెరిగింది. అంతే. ద్యుతీచంద్ అక్కడి నుంచి వెనుదిరిగి చూడలేదు. 16 ఏళ్ల వయసులో అండర్–18 విభాగంలో జాతీయ చాంపియన్గా నిలిచింది. తర్వాతి రెండేళ్లలో ఆసియా జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో 100మీ. 200మీ. విభాగాల్లోనూ స్వర్ణం గెలిచింది. జీవితం తాను కోరుకున్నట్లే సాగుతోంది. కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్స్... పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. అంతలో అనుకోని ఉపద్రవం వచ్చింది. ఈమె శరీరంలో పురుష హార్మోన్లు స్థాయికి మించి ఉన్నాయని భారత అథ్లెటిక్ సమాఖ్య ఈమెపై నిషేధం విధించింది. ఈ నిషేధంపై రెండేళ్ళ పోరాడిన తర్వాత 2016లో ఈవిడ స్విట్జర్లాండ్ లోని అంతర్జాతీయ న్యాయస్థానంలో పోరాడి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నది.

**8.ఆధ్యాత్మిక రంగం: శారదాదేవి** శారదాదేవి (డిసెంబరు 22, 1853 – జూలై 20, 1920), జన్మనామం శారదమణి ముఖోపాధ్యాయ. ఈవిడ భారతీయ ఆధ్యాత్మిక వారసత్వంలో బహుముఖ్యులైన శ్రీరామకృష్ణ పరమహంస సతీమణి. రామకృష్ణ సాంప్రదాయ అనుయాయులు శారదాదేవిని శారదామాయి/శారదమాత/శ్రీ మా/హోలీ మదర్ అని పలుతీర్లుగా సంబోధిస్తారు. శారదాదేవి రామకృష్ణ బోధలు భావితరాలకు అందించడంలో, రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ లు విస్తరించడంలో ముఖ్యపాత్ర పోషించారు. శారదాదేవి జయరాంబాటిలో జన్మించారు. ఐదేళ్ళ బాల్యప్రాయంలో ఆవిడ వివాహం రామకృష్ణులతో జరిగింది. కాని కిశోరప్రాయం వరకూ రామకృష్ణులుండే దక్షిణేశ్వర్ కు వెళ్ళలేదు. రామకృష్ణ శిష్యులు పేర్కొన్న ప్రకారం, ఈ దంపతులిరువురూ జీవించినంతకాలం సన్యాసులవలే కఠోరబ్రహ్మచర్యం అవలంబించారు. రామకృష్ణుల మరణం తర్వాత ఈమె కొన్నాళ్ళు ఉత్తరభారతంలో తీర్థయాత్రలు చేసి, కొన్నాళ్ళు జయరాంబాటిలో, కొన్నాళ్ళు కలకత్తాలోని ఉద్బోధన్ కార్యాలయంలో ఉంటుండేవారు. రామకృష్ణులశిష్యులందరూ ఆమెను కన్నతల్లిలా చూసుకొన్నారు. వారి గురువు మరణం తర్వాత ఎలాంటి అధ్యాత్మిక సలహాలకైనా, సందేహనివృత్తికైనా శారదాదేవి దగ్గరకే వచ్చేవారు. రామకృష్ణ సాంప్రదాయం ఆచరించేవారు ఈవిడను ఆదిశక్తి అవతారంగా భావిస్తారు.

**9.పారిశ్రామిక రంగం: లక్ష్మీ ప్రాతూరి** లక్ష్మీ ప్రాతూరి భారతీయ పారిశ్రామికవేత్త, క్యూరేటర్, ఉపన్యాసకురాలు. ఆమె ఐ.ఎన్.కె సంస్థ వ్యవస్థాపకురాలు, సి.ఈ.వో. ఇంక్ టాక్స్.కామ్ నిర్వహించే లైవ్ ఈవెంట్లకు వ్యాఖ్యాత, క్యూరేటర్ గా వ్యవహరిస్తుంటుంది లక్ష్మి. ఇంక్ సంస్థ నిర్వహణలో జరిగే సింగ్యులారిటీ యు ఇండియా సమ్మిట్ కు ఆమె డైరక్టర్ గా కూడా పనిచేస్తుంది.ఈ సమ్మిట్ ఆసియాలోనే సింగ్యులారిటీ విశ్వవిద్యాలయం నిర్వహించిన మొట్టమొదటి సమ్మిట్. ఆమె ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలు, గౌరవాలు అందుకొంది. లక్ష్మికి 2015 ఆడీ రిట్జ్ పురస్కారాల్లో ఇన్స్పిరేషన్ ఐకాన్ గా గౌరవం లభించింది.అలాగే ఫోర్బ్స్ పత్రిక ఆమెను ఉమన్ టు వాచ్ ఇన్ ఆసియా అనే జాబితాలో చేర్చింది.అత్యంత గౌరవప్రదమైన సమావేశాలైన అమెరికా టెడ్ కాన్ఫరెన్సెస్, జర్మనీలో జరిగిన డి.ఎల్.డి కాన్ఫరెన్స్, యుకెలో వైర్డ్ కాన్ఫరెన్స్ లలో వక్తగా పాల్గొంది లక్ష్మి. వరలక్ష్మమ్మ 1896, అక్టోబర్ 6న పాలపర్తి శేషయ్య, హనుమాయమ్మ దంపతులకు బాపట్లలో జన్మించారు. ఈమెకు ఐదుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. 1909లో కనుపర్తి హనుమంతరావుతో వివాహం జరిగింది. హనుమంతరావు విద్యాధికుడు, హెల్త్ ఇన్స్పెక్టరుగా పనిచేసేవాడు.

**పదవులు – గుంటూరు జిల్లా బోర్డు సభ్యురాలు,** రచనలు – శారదలేఖలు, మా ఊరు, పెన్షన్ పుచ్చుకున్ననాటి రాత్రి, కథ ఎట్లా ఉండాలి, ఉన్నవ దంపతులు

బిరుదులు – గృహలక్ష్మీ స్వర్ణరకంకణం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ రచయిత్రి, గుడివాడ పౌరులనుండి కవితా ప్రవీణ, కనుపర్తి వరలక్ష్మమ్మ ప్రముఖ మాసపత్రిక గృహలక్ష్మిలో 1929 నుంచి 1934 వరకు ధారావాహికంగా శారదలేఖలు అన్న శీర్షకతో అనేక సమస్యలు చర్చిస్తూ రాసారు. తరువాత శారదలేఖలు అన్న పేరుతో పుస్తకంగా ప్రచురించేరు. ఆధునిక భావాలు గల శారద పాత్ర ద్వారా స్త్రీలని చైతన్యవంతం చేయడానికి దోహదం చేసేయి. ఒక రచయిత్రి ఒక పత్రికలో అంతకాలం ఒక కాలమ్ నిర్వహించడం అదే ప్రథమంగా గణింపబడుతోంది. 1934లో గృహలక్ష్మి స్వర్ణకంకణాన్ని అందుకున్న మొదటి మహిళ.

**రచయితగా సవరించు** 1919 లో ఆంగ్లానువాదా కథ అయిన సౌదామినితో రచనలు చేయడం ప్రారంభించారు . లేడీస్ క్లబ్, రాణి మల్లమ్మ, మహిళా మహోదయం, పునః ప్రతిష్ఠ వంటి నాటికలు, 'ద్రౌపది వస్త్ర సంరక్షణ ' అనే ద్విపద కావ్యం, 'సత్యా ద్రౌపది సంవాదం" , నాదు మాట' మొదలైన పద్య రచనలు చేసారు . 'నమో ఆంధ్ర మాతా' పేరుతో గేయాలు రాసారు . గాంధీ మీద దండకం కూడా రచించారు . ఇవే కాకుండా పిల్లల పాటలు, నవలలు, పిట్ట కథలు, జీవిత చరిత్రలు, కథలు అనేక ప్రక్రియలలో రచనలు చేసారు . వరలక్ష్మమ్మ కథలు కొన్ని తమిళ, కన్నడ, హిందీ భాషలలోకి అనువాదమయ్యాయి . ప్రపంచ తెలుగు మహాసభలో సన్మానం పొందిన రచయిత్రి . మద్రాసు, విజయవాడ ఆకాశవాణి కార్యక్రమాలలో పాల్గొన్న మొదటి మహిళ వరలక్ష్మమ్మ . 1921లో విజయవాడలో గాంధీని కలిసి జాతీయోద్యమంలో పాల్గొన్నారు . " నా జీవము ధర్మము , నా మతము నీతి , నా లక్ష్యము సతీ శ్రేయము . ఈ మూడింటిని సమర్థించుటకే నేను కలము బూనితిని " అని చెప్పుకున్న రచయిత్రి . బాలికల అభ్యున్నతి కోసం బాపట్లలో స్త్రీ హితైషిణి మండలిని స్థాపించి స్త్రీల కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి సమాజ సేవ చేసారు.

**10పరిపాలన రంగం: కిరణ్ బేడీ**

కిరణ్ బేడీ భారతదేశపు మొట్టమొదటి ఐ.పి.ఎస్.అధికారిణి. 1972 బ్యాచ్కు చెందిన కిరణ్ బేడీ పోలీసు శాఖలో అనేక పదవులు చేపట్టి, అనేక సంస్కరణలు చేపట్టి, మెగసెసె అవార్డుతో సహా పలు అవార్డులను పొందినది. బ్యూరో అఫ్ పోలీస్ రీసెర్చి అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తూ డిసెంబర్ 2007లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొంది.వరకు స్థానికంగా అమృత్సర్ లోనే విద్యాభ్యాసం కొనసాగించింది. 1968–70లో రాజనీతి శాస్త్రంలో పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీగర్ నుంచి ఎం.ఏ.పట్టా పొందినది. ఉద్యోగంలో చేరిన తరువాత 1988లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందినది. 1993లో ఢిల్లీ ఐ.ఐ.టి. పి.హెచ్.డి. పట్టాను ప్రధానం చేసింది. కిరణ్ బేడీ చిన్న వయస్సులో మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందినది. గతంలో అఖిల భారత టెన్నిస్ టైటిల్ ను, ఆల్ ఏషియన్ టెన్నిస్ టైటిల్ను గెలుపొందింది. 22 ఏళ్ళ వయసులో ఏషియా మహిళల టైటిల్ ను గెలుపొందినది. 1972లో జూలైలో మొట్టమొదటి ఐ పి యస్ గా ఎన్నికైనారు.1973 జనవరి 26న జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ సందర్భంగా మొట్టమొదట మహిళా ఐ పి యస్ ను చూసిన ప్రజలు ఆనందాశ్చర్యాలకి లోనయ్యారు. ఆ మరుసటిరోజే అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈమెను అల్పాహారానికి ఆహ్వానించింది.1982లో ప్రధాని ఇందిరాగాంధి కారుని ప్రవేశంలేని చోట ఆపివుంచిన కారణంతో క్రేన్ సహాయంతో అక్కడనుండి తీయిన్చివేసింది. ఆసమయాన ఆమెచూపిన కర్తవ్యనిర్వాహణపట్ల ముగ్ధులైన ప్రజలు ఆమెను క్రేన్ బేడి అని పిలిచేవారు. 1987లో నవజ్యోతి, 1994లో ఇండియావిజన్ పౌండేషన్ అనే రెండు స్వచ్ఛంద సంస్థలను ఏర్పరిచారు.

**కొప్పుల ప్రసాద్,**
**తెలుగు ఉపన్యాసకులు,**
**నంద్యాల**
**9885066235**

## నిలువ చెత్తతో ఆరోగ్య సమస్యలు



అనంతపురం పల్లె వెలుగు ) అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ వాహనాల పార్కింగ్ వద్ద నిల్వ ఉన్న చెత్తను తీసివేయకపోవడంతో దుర్గంధంతో, జనాలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడున్న చెత్తను తొలగించాలని ప్రయాణికులు, చుట్టుపక్కల ఉన్న జనాలు కోరడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం

## కూచిపూడి వర్క్షాప్ మరియు సెమినార్ ప్రారంభం

నంద్యాల ప్రతినిధి. మార్చి 07. పల్లె వెలుగు ):నంది ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్టిస్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారు కూచిపూడి వర్క్షాప్ మరియు సెమినార్ ను కర్ణాస్ అంశమ్ మీద జ్యోతిప్రజ్వలన తో ప్రారంభించారు . రాష్ట్ర సంస్కృతి శాఖ వారి సహకారంతో 108 కర్ణాలు మీద నాట్యగురువు డా.పల్లెంశెట్టి సురేష్ మరియు నాట్యగురువు కురువ మౌనిక విద్యార్థులకు కర్ణాల మీద వివిధ అంశాల గురించి తెలియజేసారు . కూచిపూడి ప్రాచీన కాలం నుండి 108 కర్ణాలు అనగా నాట్య భంగిమలు . ఈ నాట్య భంగిమల ఆధారంగాఎన్నో దేవాలయాల్లో అబ్బుతంగా శిల్ప రూపంలో ఉన్నవి ,వాటి గురించి నేటి తరానికి అవగాహన కల్పించాలని నాట్య గురువులు ఉద్దేశించారు .ఈ కార్యక్రమలు మార్చి 7 నుండి 14 వరకు కొనసాగుతాయని తెలిపారు



## స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం ముమ్మర ప్రయత్నం కానీ జిల్లాకే పరిమితం (మంత్రి సంధ్యారాణి)




అనంతపురం( పల్లె వెలుగు దినపత్రిక )మార్చ్ 7 స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వము ముమ్మరంగా ప్రయత్నం చేస్తుంది ఏ జిల్లా మహిళ ఆ జిల్లాలో మాత్రమే ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని నిర్ణయించాము.అని లెక్క ప్రకారం మంత్రి సంధ్యారాణి ఒక ప్రకటనలు తెలియజేశారు. ఈ విధంగా అయితే అనంతపురం సత్యసాయి జిల్లాల మహిళల ఉచిత ప్రయాణాలు ఆ జిల్లాల వరకె పరిమితమవుతాయి. పక్క జిల్లాలకు ప్రయాణించాలంటే జిల్లా సరిహద్దు నుంచి టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. "స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం", మీద మీ అమూల్యమైన అభిప్రాయాలను తెలుపగలరు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం మార్చి 7 పల్లె వెలుగు** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 13 న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం (07.03.2025) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.



## ఓపెన్ స్కూల్ సెంటర్లలో మాస్ కాపీయింగ్ కు ప్రోత్సహిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ సాంబశివారెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి : 7** ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ సాంబశివారెడ్డిని విధుల నుండి తొలగించాలి... మాస్ కాపీయింగ్ పాల్పడుతున్న సెంటర్ ల పై చర్యలు తీసుకొని డీఈఓ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి....

మాల మహానాడు, విద్యార్థి ప్రజా సంఘాలు డిమాండ్... స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మండల తహసిల్దార్ కార్యాలయం నందు మండల రెవెన్యూ అధికారి గంగయ్య గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కడప జిల్లా ఇన్చార్జ్ గడ్డం నరసింహ మాల మహానాడు ఏసుదాసు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కడప జిల్లా వ్యాప్తంగా ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ సంబంధించి 37 సెంటర్లలో 6,523 మంది విద్యార్థులు ఎగ్జామ్ రాస్తున్నారు, అయితే ఈ సంవత్సరం డిస్టిక్ కో ఆర్డినేటర్ సాంబశివ రెడ్డి గారు గతంలో కంటే ఈ సంవత్సరం ఎక్కువ సెంటర్లకు ప్రాధాన్యత ఇచ్చి విచ్చలవిడిగా మాస్ కాపీ పాల్పడుతూ ఒక్కో విద్యార్థి దగ్గర వెయ్యి రూపాయలు చొప్పున ఆయా ఓపెన్ స్కూల్స్ యాజమాన్యాలు రాబడుతూ జిల్లావ్యాప్తంగా లక్షల రూపాయలు వసూలు చేస్తూ ఉంటే వీటిపైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారికి సహకరిస్తూ వత్తాసు పలుకుతూ ఎటువంటి ఓపెన్ క్లాసులు నిర్వహించకుండా యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేర్పించుకొని మాఫియాకు పాల్పడుతున్నారని దీనికి జిల్లా కోఆర్డినేటర్ గారు జిల్లా డీఈఓ గారు బాధ్యులు అని తక్షణమే వీరిపైన జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వీరిపై విచారణ జరిపి విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము...

# జనరిక్ మందుల పై అవగాహన కలిపించాలి..





## ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు పల్లె వెలుగు**.....జనరిక్ మందుల పై అందరికీ అవగాహన కలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు... నగరంలోని ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న జన ఔషది కేంద్రంలో నిర్వహించిన జన ఔషది దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు... ఈ సందర్భంగా జన ఔషది కేంద్రంలోని జనరిక్ మందులను పరిశీలించిన ఎం.పి జనరిక్ మందులను కొనుగోలు చేశారు...అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో తనకు మొదటి సారి మాట్లాడే అవకాశం ఆరోగ్యం పై వచ్చిందని, అందులో భాగంగా జనరిక్ మందుల పైనే మాట్లాడానన్నారు... జనరిక్ మందుల పై ప్రజలు అపోహలు చెందాల్సిన అవసరం లేదని.. బ్రాండెడ్ మందుల లాగానే ఈ మందులు పని చేస్తాయాన్నారు.. బ్రాండెడ్ మందులతో పోల్చుకుంటే జనరిక్ మందులు అతి తక్కువ ధరలకే లభిస్తాయాన్నారు..ఇక పట్టణాలలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం జనరిక్ మందుల పై అవగాహన కలిపించేలా కృషి చేయాలని అధికారులకు ఎం.పి నాగరాజు సూచించారు..ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్. వెంకటేశ్వర్లు, జిలా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్.శశికళ, జిల్లా ఔషధాల శాఖ ఏ.డి రమాదేవి, మరి యు డ్రగ్ ఇన్స్పెక్టర్లు హరిహరతేజ,పర్వీన్‌సుల్తానాలు పాల్గొన్నారు..

## బేగరీల సమస్యల పరిష్కారం కొరకు విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి: కెవిపిఎస్

**కొత్తపల్లి: పల్లె వెలుగు** స్మశానాల్లో గుంతలు తీసి జీవనం కొనసాగిస్తున్న బేగరీల సమస్యల పరిష్కారం కొరకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఈనెల 11న విజయవాడలో జరిగే ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) జిల్లా నాయకులు ఎన్ సంపత్ , కాటికాపర్లు గుంతలు తీసే బేగరీల సంఘం ( కేజీబీఎస్) మండల కార్యదర్శి పి శేఖర్ పిలుపునిచ్చారు శుక్రవారం నాడు కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు అన్ని వృత్తులను గుర్తిస్తున్నప్పటికీ మనిషి చనిపోతే వారి అంత్యక్రియలను నిర్వహిస్తున్న బేగ రీలు లేదా కాటికాపర్లు వృత్తులను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు బేగ రీల వృత్తిని అవమానకరంగా మార్చుతున్నారు గ్రామాల్లో పెత్తందారులు గుంతలు తీయడానికి రాని వాళ్ళ పైన బలవంతంగా దాడులు చేస్తూ అవమానాలకు గురిచేస్తున్నారు ఈ వృత్తి చేసే వాళ్లకు నేటికీ రక్షణ కరువైంది ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న గుంతలు తీసే కాటికాపర్లు బేగరీల బతుకుల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం బేగరీల వృత్తి గౌరవప్రదమైనటువంటి వృత్తిగా గుర్తిస్తూ బెగరీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని రక్షణ పరికరాలు ప్రమాద బీమా ఇవ్వాలని బేగరి వృత్తిదారుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచితంగా విద్య అందించాలని వృత్తి చేసే ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని కబ్జాకు గురైన స్మశానాలను కాపాడాలని ప్రతి గ్రామంలో జీవో నెంబర్ 1235 ప్రకారం దళితులకు స్మశాన స్థలాలు కేటాయించాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 11న విజయవాడలో జరిగే ధర్నాలు అత్యధిక సంఖ్యలో బేగ రీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మార్తపు దేవదానం అంబయ్య గూడెం స్వాములు శివపురం ఎంపీటీసీ శివన్న సింగరాజుపల్లి కృపాకర్ లింగాపురం చిన్న మారెన్న తదితరులు పాల్గొన్నారు



## గాయత్రి, హాస్పటల్ లోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ



### నోడల్ అధికారి డాక్టర్ రఘు

**కర్నూలు పల్లె వెలుగు**..జిల్లా వైద్యమరియు ఆరోగ్యశాఖాధికారి ఆదేశాలమేరకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారిడాక్టర్.రఘుకర్నూల్ నగరం లోని గాయత్రి, హాస్పటల్ లోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్ట్రేషన్,రెన్యువల్ కు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించినారు, అనంతరం మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో రేడియాలజిస్టు లేదా గైనకాలజిస్ట్ మారితే ఆ వివరాలను ముందుగా కార్యాలయానికి అందించాలన్నారు. ఫారం ఎఫ్ లు ప్రతి నెల 5 వ తేదీ లోపు ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ చేసేవారు కానీ , చేయించుకొనేవారు గాని కడుపులో ఉండే శిశువు ఆడ,మగ అనే విషయాన్ని ఎట్టి పరిస్థితిల్లోనూ చెప్పకూడదన్నారు. అనతరం స్కానింగ్ కొరకు వచ్చిన గర్భవతులను ద్దేశించి మాట్లాడుతూ చాలా కుటుంబల్లో మగబిడ్డే వారసుడనే భావనా ఉంది,అలాగే ఆడపిల్లలు అంటే వివక్ష కూడా ఉంది,చదివించి కట్న కానుకలు ఇచ్చి పెళ్లి చేసి అత్తరింటికి పంపడము భారంగా భావించేవారు కొందరు ఉన్నారని,కానీ ప్రభుత్వం ఆడపిల్లల ఉన్నతి కోసం అనేక పథకాలు అమలు తీసుకొని వచ్చిన ఆడపిల్లలను భారంగానే చూస్తూండడము ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. ఆడ,మగ నిష్పత్తిలో వ్యత్యాసం పెరిగితే భవిష్యత్తులో మరింత దయనీయ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఆడపిల్లలు అన్నీ రంగాల్లో రాణిస్తు న్నారు,జిల్లాలో ఎంతో మందీ అమ్మాయిలు ఉన్నతస్థితికి ఎదిగారు, వైద్య రంగంలో,సాఫ్ట్ వేర్ రంగంలో,క్రీడల్లో, శాస్త్రసాంకేతిక పరిశోధనల్లోనూ ముందువరసలో నిలుస్తున్నారని తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి నిర్వాహకులు జీలాని బాషా మరియు ప్రొజక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నా



**కొత్తపల్లి: పల్లె వెలుగు**.. 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసుకున్న గ్రామీణ పేదలకు అదనంగా పని దినాలు సమ్మర్ అలవెన్స్, పేస్లిప్ లు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు మండల అధ్యక్షుడు నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాత మాడుగుల గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారన్నారు. వీరికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లేక నిత్యం పొట్టకూటికోసం ఏ పని దొరుకుతే ఆ పనికి డిగ్రీ, పీజీ చదువుకున్న నిరుద్యోగులు ఆటో, భవన నిర్మాణ ఉపాధి పనులకు వెళ్తున్నారన్నారు. ఆ పనుల్లో కూడా పోటీ పెరిగే చేతునిండా పని దొరకక సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వలసలను నివారించి ఉపాధి హామీ పని 200 రోజులకు పెంపు చేయాలన్నారు. వలస కార్మికులకు ఉచితంగా రవాణా సౌకర్యం, బియ్యం, గ్యాస్ బండ అందించాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల నగదు, రెండెకరాల భూమి ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి మార్చి 12వ తేదీన విజయవాడలో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు జయన్న మద్దిలేటి ప్రశాంత్ చరణ్ ఓబులమ్మ నాగమ్మ లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 'ప్రజా వేదిక'లో ప్రజల సమస్యల వినతులు స్వీకరించిన మన్నే సుబ్బారెడ్డి



**డోన్ పల్లె వెలుగు మార్చి 07** తెలుగుదేశంపార్టీ అధిష్టానం పిలుపు మేరకు మంగళగిరిలో తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం నందు 'ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజల వినతులను స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రీల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజు ప్రజల సమస్యల వినతులు స్వీకరించి,వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తూ,బాధితుల సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

## వ్యాయామాశాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రము.



**గుత్తి( అనంతపురం జిల్లా) పల్లె వెలుగు మార్చి 6** గుత్తి మున్సిపల్ పరిధిలో వ్యాయమాశాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు గుత్తి కోట సంరక్షణ సమితి టీమ్ సభ్యులు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.

## డోన్ పట్టణ ప్రజలకు ముఖ్య గమనిక



**డోన్ పల్లె వెలుగు మార్చి 07**పట్టణ ప్రజలకు తెలియచేయడం ఏమనగా డోన్ మున్సిపాలిటీ నందు శనివారం మరియు ఆదివారం ఇంటి పన్నులు, కొళాయి పన్నులు మరియు ఇతర పన్నులు చెల్లించుటకు డోన్ మున్సిపాలిటీ నందు రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మెయిన్ కౌంటర్ 1 మరియు రెవిన్యూ సెక్షన్ నందు కౌంటర్ 2 అందుబాటులో ఉంటాయి. డోన్ పట్టణ ప్రజలు ప్రతి సెలవు దినములలో మరియు మార్చి నెల ఆఖరు వరకు మున్సిపాలిటీ పన్నులు చెల్లించుటకు రెండు కౌంటర్లు అందుబాటులో ఉంటాయి. పట్టణ ప్రజలు గమనించగలరు అని డోన్ మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు తహసీల్దార్ భారతి




**ప్యాపిలి, ఫిబ్రవరి 7.(పల్లె వెలుగు** ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లోనూ విశేషంగా రాణిస్తున్నారని తహసీల్దార్ భారతి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ భారతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో పాటుగా నేటి మహిళలు అన్ని చోట్లా దూసుకొని పోతున్నారని పేర్కొన్నారు. ఒక తల్లిగా,అక్కగా,చెల్లిగా,భార్యగా అన్ని బాధ్యతలను మహిళలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ మాట్లాడుతూ మహిళా దినోత్సవ విశిష్టతను తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను,అత్యాచారాలను ఖండించారు. యుటిఎఫ్ నాయకులు అబ్దుల్ లతీఫ్,నరసింహారెడ్డి మాట్లాడుతూ "మహిళను గౌరవించే సంప్రదాయం మన ఇంటి నుండే ప్రారంభం కావాలని" పిలుపునిచ్చారు.అనంతరం తహసీల్దార్ భారతి ని యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువ మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి,భాగ్యలక్ష్మి దేవి,దీపిక,శ్రీకళ, శ్రీగౌరి,సువర్ణ,సుజాత,శాంతి ప్రియ,ఆస్మా లను శాలువ,పూల మాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరప్ప,రమేష్,మోహన్ రావు,శంకర్,శేఖర్,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమను తాము రక్షించుకోవాలి,హక్కుల కోసం పోరాడాలి






## -ఆర్టీఓ వై.ఐశ్వర రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. మార్చి 07 . పల్లె వెలుగు** ):శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది, మహిళల విజయాలను హైలైట్ చేస్తూ మరియు కీలకమైన సామాజిక సవాళ్లను పరిష్కరిస్తోంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం చేసిన స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, గ్రామీణ సమాజాలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను గురించి ఆయన చెప్పారు. విద్య మరియు అవగాహన ద్వారా ముందుకు సాగి సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీఓ వై.ఐశ్వర రెడ్డి లింగ సమానత్వంపై శక్తివంతమైన ప్రసంగం చేశారు, ఆధునిక సమాజంలో పురోగతి ఉన్నప్పటికీ, అసమానతలు ఇప్పటికీ ఉన్నాయని చెప్పారు. మహిళలు తమను తాము రక్షించుకోవాలని, వారి హక్కుల కోసం పోరాడాలని మరియు సామాజిక సామరస్యాన్ని కాపాడుకోవడానికి దోహదపడాలని ఆమె కోరారు. ఆమె మాటలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి, అనేక మంది యువ మనస్సులకు స్ఫూర్తినిచ్చాయి.వేడుకల్లో భాగంగా విద్యార్థులు, మహిళా సాధికారత మరియు జాతీయ అభివృద్ధిలో మహిళా ఇంజనీర్ల పాత్రపై పత్రాలను ప్రెసెంట్ చేస్తూ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. వివిధ రంగాలలో లింగ అంతరాలను తగ్గించే లక్ష్యంతో వినూత్న ఆలోచనలు మరియు పరిష్కారాలను ఈ ప్రదర్శనలు ప్రదర్శించాయి.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల విజేతలను గుర్తించి బహుమతి పంపిణీ కార్యక్రమంతో ఈ కార్యక్రమం ముగిసింది.మహిళా సాధికారత సెల్ సమన్వయకర్త వి. నాగమణి మరియు సంస్థలోని అన్ని మహిళా అధ్యాపకుల కృషిని ప్రిన్సిపాల్ ప్రశంసించారు.ఈ వేడుకలు విద్యార్థులను ప్రేరేపించడానికి మరియు శక్తివంతం చేయడానికి ఒక వేదికగా పనిచేశాయి, సమానత్వం, ఆత్మరక్షణ మరియు సమాజానికి మహిళల సహకారం యొక్క ప్రాముఖ్యతను బలోపేతం చేశాయి.

## 'మననుంచి దాచబడిన చరిత్ర'

గురుకుల్ ఘోరండాకు చెందిన ఆచార్య ఒకరు జనసంఘ (పూర్వ బిజెపి) టికెట్‌పై ఎంపీ అయ్యాడు, అతను ప్రభుత్వ వసతి తీసుకోలేదు. ఢీల్లీ-6 మార్కెట్‌లోని సీతారామ్‌కు చెందిన ఆర్య సమాజ్ మందిరంలో నివసించారు. అక్కడ నుండి పార్లమెంటుకు నడచి వెళ్ళేవారు. తన జీతం మొత్తాన్ని రక్షణ శాఖకు విరాళంగా ఇచ్చారు.. ప్రతి ప్రశ్న జవాబు చెప్పడానికి ముందు పార్లమెంటులో వేదమంత్రాన్ని పఠించే మొదటి ఎంపీ ఆయనే మాత్రమే. ఆవేదమంత్రాలన్నీ పార్లమెంటు కార్యకలాపాల రికార్డులో నేటికీ చూడవచ్చు. గోవు వధను ఆపాలని ఆయన ఒకసారి పార్లమెంటుకు ఘెరావ్ చేశారు. ఒకసారి ఇందిరాగాంధీ ఆస్వామిజిని ఒక ఫైవ్ స్టార్ హొటల్‌కు ఒక సమావేశానికి పిలిచారు. అక్కడ భోజనం ప్రారంభించినప్పుడు, అందరూ బఫే కౌంటర్ వైపు నడవడం ప్రారంభించారు. స్వామి అక్కడికి వెళ్ళలేదు. అతను తన జేబులో నుండి రెండు ఎండు రోటీలను తీసి బఫే కౌంటర్ నుండి నేలమీద కూర్చోవడం ప్రారంభించాడు. ఇందిరా జి - మీరు ఏమి చేస్తున్నారు మీకు ఇక్కడ ఆహారం లేదా? ఈ ఫైవ్ స్టార్ ఏర్పాట్లన్నీ ఎంపీల కోసం మాత్రమే చేయబడ్డాయి. మీరు ఇవి సేవించ కుండా ఇలాంటి ఆహారం తీసుకుంటున్నారు. దానికి అతను ఇలా అన్నాడు నేను సన్యాసిని, ఎవరో ఈరోటీలను ఉదయం భిక్షలో ఇచ్చారు. ప్రభుత్వ డబ్బుతో రొట్టె ఎలా తినగలను. ఇందిరాగాంధీ నగర్ కృతజ్ఞతలు తెలుపుతూ, హొటల్ నుండి ఒక గ్లాసు నీరు మరియు మామిడి ఊరగాయ ముక్కను తీసుకున్నాడు. ఇందిరాజి నిరాకరించినప్పటికీ తాను తీసుకున్న వాటికి కూడా డబ్బు కూడా చెల్లించాడు! ఈ గొప్ప పార్లమెంటు సభ్యుడు మరియు సన్యాసి ఎవరో మీకు తెలుసా? సన్యాసి స్వామి రామేశ్వరానంద్ జీ.హార్స్యోర్ ఆర్య సమాజ్. గోవు అంటే ప్రాణం గోప్ప గోమాత భక్తుడు. స్వామీజీ



హర్యానాలోని కర్నాల్ నుండి ఎంపిగా ఎన్నికయ్యారు..ఇలాంటి గొప్ప వాళ్ళు భారతదేశంలో చాలా మందే ఉన్నారు, కాని మేము ఇలాంటి వారి గురించి చదవలేక పోయాము. బహుశా మాకు ఎవరు కూడా బోధించ బడలేదు. మీకు ఎప్పుడైనా అవకాశం వస్తే, అలాంటి వ్యక్తిత్వా లను కూడా మీరు తెలుసుకోవాలి.ఇలాంటి యోగులు, మునులు నడిచిన దేశం నాది. గొప్ప బిడ్డలను కన్నది నాతల్లి భారతమాత.

## నవోదయం 2.0 కు మంగళం

## పల్లెల్లో నాటు సారా, బెల్ట్ షాపులు

**బనగానపల్లె మార్చి 7 పల్లె వెలుగు** మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఇటీవల నవోదయం 2.%శీ% పథకాన్ని తీసుకువచ్చింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఫిబ్రవరి 16న నవోదయం 2.%శీ% పథకాన్ని ప్రారంభించారు గంజాయి, డ్రగ్ వంటి మత్తు పదార్థాల రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు ఈ మాదక ద్రావ్యాల రవాణాను అడ్డుకోవడం రవాణాలో,విక్రయంలో సంబంధం ఉన్నవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేయాలని పథకంలో పేర్కొన్నారు. కోవెలకుంట్ల ఎక్సైజ్ సర్కిల్లో ఈ పథకాన్ని ఇక్కడి అధికారులు అటకేక్కించారు . నాటు సారా యదేచ్ఛగా రవాణా అవుతున్నప్పటికీ ఇక్కడి ఎక్సైజ్ అధికారులు వాటిని నిరోధించేందుకు, రవాణాను అడ్డుకునేందుకు దాడులు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. సర్కిల్ పరిధిలో కోవెలకుంట్ల సంజ్యామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల మండలాలు ఉన్నాయి. కొలిమిగుండ్ల, గ్రామాల్లో మారుమూల పల్లెలకు నాటు సారా యదేచ్ఛగా రవాణా అవుతున్నదని పలువురు పేర్కొంటున్నారు. అవుకు మండలంలోని కొండమీద పల్లెల్లో తయారవుతున్న ఈ నాటు సారా అక్కడనుండి ఆయా మండలాల్లోని మారుమూల గ్రామాలకు రవాణా అవుతున్నట్లు సమాచారం

**గ్రామాల్లో అడ్డ అదుపులేని బెల్ట్ షాపులు**

కోయిలకుంట్ల సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల్లోని గ్రామాల్లో గ్రామానికి ఒకటి రెండు చొప్పున బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. కిరాణా దుకాణాలు, బజ్జీ దుకాణాలలో ఈ బెల్ట్ షాపులు నడుస్తున్నాయి ఈ బెల్ట్ షాప్ దారులు మండల కేంద్రంలో ఉన్న మద్యం షాపుల నుండి మద్యాన్ని తీసుకుని అక్కడి నుండి మోటార్ సైకిళ్లు ఆటోలలో వాటిని తీసుకువచ్చి గ్రామాల్లో వాటిని విక్రయిస్తున్నారు. దీంతో గ్రామంలో వీటిని అడ్డుకునే వారే కరువయ్యారని మహిళలు వాపోతున్నారు. ఇలా ఉండగా చీప్ లిక్కర్ క్వార్టర్ ధర లైసెన్సుడు మద్యం దుకాణాల్లో 99 రూపాయలుగా ఉండగా గ్రామాల్లో అదే చీప్ లిక్కర్ క్వార్టర్ ధర 150 రూపాయలకు విక్రయిస్తూ మద్యానికి అలవాటు పడిన పేద కూలీలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ అక్రమ రవాణాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ పోలీస్ అధికారులు గ్రామాల్లోని ఒక్క బెల్ట్ షాప్ నుండి నెలకు 3000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ప్రజలను మత్తు పదార్థాల భారీ నుండి కాపాడి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వము ఎంతో కృత నిశ్చయంతో తీసుకువచ్చిన నవోదయం 2. పథకం యొక్క లక్ష్యాలను ఉద్దేశాలను నెరవేర్చేందుకు ఇక్కడి ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధంగా లేరని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్త పరుస్తున్నారు.

# వడ్డెర్లకు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలి



## -ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్

**నంద్యాల ప్రతినిధి. మార్చి 07 . పల్లె వెలుగు** :నంద్యాల వడ్డెర్లకు రాష్ట్రంలో నాలుగు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలని ఈరోజు నంద్యాలలో మునిసిపాలిటీ ఆఫీస్ ఆవరణలో వడ్డెర్ల ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ మరియు జనసేన పార్టీలో ఉన్న నాయకులు రాష్ట్ర శాసనమండలిలో ఖాళీగా ఉన్న ఐదు ఎమ్మెల్సీ నియామకాలు జరగబోతున్నాయి అని అన్నారు.ఇప్పుడు అవకాశం ఇవ్వాలని గతంలో 2014 ఎలక్షన్ టైం లో తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ కేటాయిస్తామని వడ్డెర్లకు హామీ ఇవ్వడం జరిగిందని ఆది కార్యరూపం దాల్చలేదు ఇప్పుడు మళ్ళీ గత ఎలక్షన్ల ముందు నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్రలో వండర్లకు శాసనమండలిలో మరియు శాసనసభలో అవకాశం కలిగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది .అలాగే జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ కూడా మనకు రాజకీయ పదవులలో అవకాశం ఇస్తామని చెప్పారని ఇప్పుడు జరగబోయే ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో ఒక స్థానం వడ్డెర కులస్తులకు కేటాయించే విధంగా మనము ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తామని పిలుపునిచ్చారు ఆయా పార్టీలలో ఉన్న పార్టీ నాయకులకు కుల పెద్దలకు మనవి మనవి చేసుకుంటున్నానని అన్నారు .అవసరం అయితే అందరూ కలిసి వెళ్లి ఎవరో ఒకరికి ఎమ్మెల్సీ కేటాయించేలా మన వాన్ని చట్టసభలో లో వినిపించే విధంగా ఒకరిని అయినా పంపిద్దాం అని అన్నారు .




## మహిళలు సర్వశక్తిమంతులు

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. మార్చి 07 . పల్లె వెలుగు** :జన్మతః స్త్రీలు శక్తివంతులు, సమర్థవంతులని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవా సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకర్లతో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మాభిమానం కలిగి ఉంటారన్నారు. మహిళలు సర్వశక్తివంతులని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగంలో వున్నా, వ్యాపార, రాజకీయ ఇతర రంగాలలో స్థిరపడాలన్నా... ఆయా రంగాలలో ఉత్తమ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. నిర్దేశించిన ఏ చిన్న పనైనా ప్రణాళిక బద్ధంగా నిర్వహించి 100 శాతం విజయం సాధించగలిగే సత్తా వారిలో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్త్రీ ఏదైనా రంగంలో పట్టు సాధించాలంటే సంబంధిత అంశంపై లోతైన విశ్లేషణ ఉండడంతో పాటు పదిమందికి స్ఫూర్తినిచ్చే విధంగా ప్రశ్నించే



తత్వం కలిగి ఉండాలన్నారు. సమాజంలో స్థిరపడిన మహిళ పారిశ్రామికవేతలు వారు ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిలో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.నేటి తరం పిల్లలకు కూడా మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన బాధ్యత కూడా స్త్రీలపైనే ఉందని కలెక్టర్ అన్నారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండేలా విద్యార్థులను ఆడపిల్లలను పెంచగలిగే స్థితికి మహిళలు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మగ పిల్లవాడు, ఆడపిల్ల అనే తారతమ్యం లేకుండా సమాన స్థాయిలో పెంచి ఉత్తమ పౌరులుగా దేశ, రాష్ట్ర భవిష్యత్తులో చక్కటి భాగస్వామ్యం పంచేలా పెంచాలని కలెక్టర్ సూచించారు. కొన్ని సందర్భాలలో మహిళలు అణగద్రొక్కబడి సమస్యలను చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి వారికి కూడా సమాజం సహాయం అందించే స్థితిలో ఉండాలన్నారు. లింగ వ్యవస్థతపై చట్టాలు ఉన్నప్పటికీ నిరాశ్రయులైన అనాథ పిల్లలకి సమగ్ర శిశు సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## ఎమ్మెల్యే భూమా చొరవతో పరవళ్ళు తొక్కుతున్న పంట కాలువలు.

### నీటి సంఘం అధ్యక్షులు చిలకల రామ్ పుల్లయ్య.



**శిరివెళ్ల (నంది పత్రిక):**- ఆరుగాలం కష్టపడి పండించిన పంట పొలాలు చేతికందే దశలో సాగునీరు నిలిచి అన్నదాతలకు తీరని వేదన ఆవేదన మిగిల్చిన సంఘటనపై ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారు వెంటనే స్పందించి మోడు వారిన అన్నదాతల ఆశలను సజీవం చేసిందని కేసీ కెనాల్ నీటి సంఘం అధ్యక్షులు చిలకల రాంపుల్లయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని 16వ లాకు వద్ద శుక్రవారం కేసీ కెనాల్ లో వస్తున్నటువంటి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షులు చిలకల రాంపుల్లయ్య మాట్లాడుతూ అన్నదాతలకు అండదండగా నిలిచేది నాడు నేడు ఒక భూమా నాగిరెడ్డి కుటుంబ సభ్యులు వారసులే అని పేర్కొన్నారు. 16వ న లాకు కింద మరియు శిరివెళ్ల మండల వ్యాప్తంగా ఏసీ ఆయకట్టు కింద సాగుచేసిన పంట పొలాలకు నీరు అందకపోవడంతో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు భార్గవరామ్ గారు జగత్ విఖ్యాత రెడ్డి గారు రైతుల పక్షాన నిలబడి సమస్యలు పరిశీలించి జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రితో మాట్లాడి అసాధ్యం అనుకున్న నీటి ప్రవాహాన్ని సుసాధ్యం చేసి చరిత్ర సృష్టించారని చిలకల రాంపుల్లయ్య పేర్కొన్నారు. దుక్కి దున్ని నారు పోసి ద్రమ్ములు చేసి నాటు వేసి పెట్టుబడి పెట్టి పంట చేతికి అందే చివరి దశలో నీరు రాకపోవడంతో రైతన్నలు విలవిలలాడారు. నేడు భూమా చొరవతో సాగునీరు అరవళ్ళు తొక్కడంతో అన్నదాతలు భారీ నష్టాల బాట నుండి గట్టెక్కినట్లు అయిందని రాంపుల్లయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ యువనేత 29వ నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి మరియు 28వ నీటి సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి రైతులు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం...



**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ..ధైర్యం, సంకల్పం, దయ మహిళలకు ఉన్న ఈ గుణాలే ప్రపంచాన్ని ప్రకాశవంతం చేస్తున్నాయిని, మహిళలు సాధించిన విజయాలు అభినందించేందుకు, లింగ సమానత్వం పై అవగాహన కల్పించేందుకు మహిళా దినోత్సవం జరుపుకోవాలని, 2025 మహిళా దినోత్సవాన్ని ప్రతి మహిళకూ, ప్రతి బాలికకూ హక్కులు, సమానత్వం, సాధికారత దిశగా అడుగులు వేయాలని వారు తెలిపారు. మహిళలే ఈ సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని అన్నారు. మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై వుందని పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ మహిళ సిబ్బందిని ఏఓ మోమెంటాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి అన్ని రైతు సేవ కేంద్రల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో 9 ఏండ్ల చిన్నారి మరణం



**బండ్ల పల్లి సత్యసాయి జిల్లా పల్లె వెలుగు** కొత్త చెరువు మండలం బండ్లపల్లి క్రాస్ జగనన్న కాలనీ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రిషిక (9) అక్కడికి అక్కడే మరణించినట్లు స్థానికులు వివరించారు. బండ్లపల్లి కి చెందిన రిషిక తన కుటుంబ సభ్యులతో కలసి రోడ్డు దాటుతుండగా ఐచర్ వాహనము ఢీ కొట్టినట్లు స్థానికులు వివరించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పరీక్షా కేంద్రాల పరిశీలన

### -విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బంది రానివ్వం

### - ఎంఈఓ -2 ఇనయాతుల్లా



**కొత్తపల్లి:పల్లె వెలుగు** మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పది పరీక్షా కేంద్రాలను శుక్రవారం ఎంఈఓ-2 ఇనాయతుల్లా పరిశీలన చేశారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు, లైటింగ్, మూత్రశాలలు, డెస్కు ఉన్నాయా లేదా అని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుంచి నిర్వహించే పది పరీక్షల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి



**కొత్తపల్లి: పల్లె వెలుగు** విద్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని సర్వశిక్షా అభియాన్ నంద్యాల జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ప్రేమంత్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి లలితా కుమారిలు సూచించారు. శుక్రవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను అకస్మీక తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయునిల అటెండెన్స్, విద్యార్థుల అటెండెన్స్, తరగతి గదులు, పరిసరాలు, వంటశాల, నూతన గదుల నిర్మాణం, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సూచించే మెనూ ప్రకారమే భోజనం వడ్డించాలన్నారు. నిర్వహకులు వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన, రుచికరమైన కూరగాయలు, ఆకుకూరలు వడ్డించాలని సూచించారు. స్వయంగా మధ్యాహ్నభోజనాన్ని రుచి చూసి నిర్వహకులకు సలహాలు, సూచనలు చేశారు. వీరి వెంట ఎంఈఓలు ఇనాయతుల్లా, బాలాజీ నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, ఉపాధ్యాయురాలు రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మా అధినేత ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి



## మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె మార్చి 7 పల్లె వెలుగు తెలుగుదేశం ప్రభుత్వ పెద్దలకు, నాయకులకు మా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు ధైర్యం ఉంటే సమాధానం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు . శుక్రవారం ఆయన తన స్వగృహం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చంద్ర బాబు ప్రవేశపెట్టిన బడ్జెట్ బండారాన్ని బయట పెట్టిన మా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక మా అధినేత మీదనే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు ప్రజలకు మీరు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రెండు బడ్జెట్లు ప్రవేశ పెట్టిన కూడా సూపర్ సిక్స్ పథకాల ఊసే లేదు మ్యానిఫెస్టోలో పెట్టిన 143 హామీల మాటేమిటి,ఆడబిడ్డ నిధి నెలకు 1500 ఏమయింది,నిరుద్యోగ భృతి నెలకు 3000 వేల రూపాయల మాటేమిటి,తల్లికి వందనం ప్రతి పిల్లాడికి ఏడాదికి 15,000 మాటేమిటి తల్లికి వందనం ఏడాదికి 13,050 కోట్లు, అయితే కేటాయించింది మాత్రం 8,278 కోట్లు. రైతన్నలకు అన్నదాత సుఖీభవ ద్వారా ఏడాదికి 20,000 వేల రూపాయలు ఇస్తానన్న హామీ ఏమయింది ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ లకు 50 సంవత్సరాలకే పెన్షన్ అన్న హామీ ఏమయింది, మహిళలు ఉచిత బస్ ఊసే లేదు,మరో సారి మహిళలను పెద్ద ఎత్తున మోసం చేశారు.దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తానన్న మాటేమిటి,ఇందుకు కావాల్సింది 3,900 కోట్ల రూపాయలు కేటాయించింది మాత్రం 2601 కోట్లు,,మొదటి సంవత్సరం 865 కోట్లు మాత్రమే కేటాయింపు.జగనన్న ప్రభుత్వం లో 66 లక్షల పెన్షన్లు,పెన్షన్ లలో కోత పెట్టారు.కూటమి ప్రభుత్వం లో ఇస్తున్నది 62 లక్షల పెన్షన్లు మాత్రమే.2014- 2019 వరకు రాష్ట్రం లో చెల్లించాల్సిన బకాయిలు అక్షరాల 42,000 వేల కోట్ల రూపాయలు,21,000 వేల కోట్ల రూపాయల టిడిపి



అధికారంలో వున్న విద్యుత్ బకాయిలు తీర్చిన ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేసిన అప్పు 14, లక్షల కోట్లు అని ఊదర కొట్టిన నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు పక్షపాతానికి,రాగ ద్వేషాలకు అతీతంగా పాలన సాగిస్తాను అని ప్రమాణం చేసిన బాబు వైయస్సార్ పార్టీ సానుభూతిపరులు ఎలాంటి పనులు చేయవద్దంటూ హుకుమ్ జారీ చేయడం బాబు నైజం ఏంటో ప్రజలు గుర్తించాలన్నారు.నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం. కావడం లేదు.ఇదేనా ప్రజాస్వామ్యం. అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, జిల్లెళ్ల శివశంకర్ రెడ్డి, అంబటి రవి రెడ్డి మనోహర్ రెడ్డి, గౌండ మహబూబ్ బాషా , తమ్మడపల్లె రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలకు రూ 163.94 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నాం.

## డిఆర్డిఏ ద్వారా రూ. 101.29 కోట్ల రూపాయలు, మెప్మా ద్వారా రూ.34.58 కోట్ల రూపాయలు, పరిశ్రమల శాఖ ద్వారా రూ.28.27 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నాం.

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, పల్లె వెలుగు...జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు రూ.163 కోట్ల రూపాయల మెగా చెక్కులను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యం ఆర్ సి కన్వెన్షన్ హాలులో ఘనంగా నిర్వహించే మహిళా దినోత్సవం పురస్కరించుకొని డిఆర్డిఏ బ్యాంకు లింకేజీ ద్వారా 7040 మంది పొదుపు గ్రూపు సభ్యులకు రూ. 57.92 కోట్ల రూపాయలు , స్త్రీ నిధి ద్వారా 3836 మంది సభ్యులకు రూ 18.36 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి-%ఎణ% లోన్స్ ద్వారా 400 మంది సభ్యులకు 2.30 కోట్ల రూపాయలు, ఉన్నతి%డ్రావీ-ాజీ% ద్వర 81 మంది సభ్యులకు 1.12 కోట్ల రూపాయలు, ఉన్నతి 2024-25 %ాజుూా ఋూా% లోన్స్ ద్వారా 2789 మంది సభ్యులకు రూ 13.97 కోట్ల రూపాయలు, %ఎ=ఖీ% లోన్స్ ద్వారా 40 మందికి 20 లక్షల రూపాయలు, %జ×ఖీ% లోన్స్ ద్వారా 120 మందికి 60 లక్షల రూపాయలు, %ఖీూా% లోన్స్ ద్వారా 160 మంది సభ్యులకు 82 లక్షల



రూపాయలు,ఎస్ హెచ్ జి సేవింగ్స్ విత్ డ్రా కు సంబంధించి 1000 మంది సభ్యులకు 6 కోట్ల రూపాయలు డి ఆర్ డి ఎ ద్వారా మొత్తం 101.29 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు,మెప్మా ద్వారా 3690 మంది ఎస్ హెచ్ జి సభ్యులకు 34.05 కోట్ల రూపాయలు, 25 మంది సభ్యులకు ఎలక్ట్రిక్ బైక్స్ (ర్యాపిడో) కొనుగోలు కొరకు గాను 31 లక్షల రూపాయలు, పీఎస్ 100 ప్రేరణ నాశక్తి కింద 4 మంది మహిళలకు 2 లక్షల రూపాయల చెక్కులను, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఆర్పి లకు ముగ్గురిని ఎంపిక చేసి అందులో మొదటి బహుమతి 2500/- రూపాయలు, రెండవ బహుమతిగా 1500/- రూపాయలు, మూడో బహుమతిగా 1000/- రూపాయల మెప్మా వారి ద్వారా చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు. %ణ×జ% వారి ద్వారా 103 మందికి పీఎం విశ్వకర్మ యోజన ద్వారా 1.02 కోట్ల రూపాయలు, 26 మందికి %ూవీజు+ూ% ద్వారా 2.64 రూపాయలు, 1475 మందికి %మీూవీజు (వీఖణ=ూడాఖ×% ) ద్వారా 24.61 కోట్ల రూపాయల చెక్కులను %ణ×జ% వారి ద్వారా పంపిణీ చేయనున్నట్లు, కలెక్టర్ తెలిపారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళా సభ్యులకు 163.94 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

# నగరాభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలి

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ
### సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలి
### 'ఆల్ ఇండియా రేడియో'తో ప్రత్యేక ఇంటర్వ్యూ

కర్నూలు పల్లె వెలుగు... కర్నూలు నగర అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలని, సకాలంలో పన్నులు చెల్లించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. క్రిష్ణ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక పెద్దపాడు రోడ్డులోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్లో ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి, నీటి పన్నులను జాప్యం చేయకుండా ప్రజలు సకాలంలో చెల్లించడం ద్వారానే నగరాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్‌లను దుకాణదారులు తక్షణమే పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, తద్వారా స్వచ్ఛత పట్ల ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నామన్నారు. నగరంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) సర్వే, పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ (పీ4) సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వేలు పక్కా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాగా అదనపు కమిషనర్ ఇచ్చిన పూర్తి ఇంటర్వ్యూను శనివారం ఉదయం 09:30 గంటలకు, రాత్రి 08:30 గంటలకు, ఆదివారం ఉదయం 07:15 గంటలకు, రాత్రి 8 గంటలకు ప్రసారం అవుతుందని, నగర ప్రజలు రేడియో



ద్వారా పై పథకాల ఉద్దేశ వివరాలను విని తెలుసుకోచ్చని సూచించారు.

## గోవిందిన్నె మూల పెద్దమ్మ తల్లి దేవరకు ముమ్మర ఏర్పాట్లు.



దొర్నిపాడు మార్చ్ 7 పల్లె వెలుగు. దొర్నిపాడు మండల పరిధి లోని %ష% గోవిం దీన్నేలో ప్రతిష్టత్మ క మైన మూలపెద్దమ్మ తల్లి దేవర తేది ఏర్పాట్లను పెద్దమ్మ దేవాలయ కమిటీ, గ్రామ పెద్దలు శుక్రవారం సమావేశం అయి నిర్ణయం తీసుకోవడానికి సమావేశం అయ్యారు, పెద్దమ్మ తల్లి దేవర తేదీలను నిర్ణయించినారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యలు మాట్లాడుతూ,మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణ రెడ్డి, భూమా బ్రమ్మానంద రెడ్డిల సహకారం తో ఈ దేవరఏర్పాట్లు జరుగుతున్నాయిఅని అన్నారు.పెద్దమ్మ తల్లి దేవర లో భాగంగా మే 11తేదీన ముడుపుకడతామన్నారు. జూన్ 8తేదీన శ్రీదేవి పూజ,పుట్ట బంగారం 9తేదీన గండ దీపం 10తేదీన ఎల్లమ్మ పూజ కార్యక్రమలు ఉంటాయి అన్నారు. గ్రామ జాతర ఆచారం ప్రకారం మే 11 వతేది లోపల శుభ, కార్యక్రమాలైనా పుట్టు వెంట్రుకలు వివాహాలు వంటి కార్యక్రమలుగ్రామం లో పూర్తి చేసుకోవాలని అన్నారు. తర్వాత ఎలాంటి కార్యక్రమలు చేపట్టకూడదని అది పెద్దమ్మ తల్లి దేవర కట్టు బాటని దీనికి ప్రజలుఅందరు సహకరించాలని కోరారు. ఈ పెద్దమ్మ తల్లి దేవర విజయ వంతం కావడానికి భూమా రమేష్ రెడ్డి భూమ సంతోష్ రెడ్డి అభిలాష్ రెడ్డి, లు సంపూర్ణ సహకారం అందిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు అబ్దుల్ రహిమాన్, వెంకట సుబ్బారెడ్డి, ప్రసాద్, మధు, గ్రామ ఉపసర్పంచ్ హరి, శివయ్య, బాలచంద్రుడు, పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యలు మిద్దె శంకరయ్య, చిన్నన్న, శ్రీను, చిన్న పెద్దన్న, పూజారి మధు, శ్రీను ఎస్సై హనుమంత రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





## ఆర్థిక సహాయం అందించిన బాలకృష్ణ అభిమాని మాధవ స్వామి



డోన్ పల్లె వెలుగు మార్చి 07 పట్టణంలోని కేఈ.కృష్ణమూర్తి నగర్ కాలనీకి చెందిన చాకలి రంగన్న అనారోగ్యంతో మృతి చెందాడాన్న విషయం తెలుసుకున్న డోన్ బాలకృష్ణ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాధవస్వామి అతని మృతదేహానికి నివాళులర్పించి రంగన్న భార్య కమ్మక్కకుమారుడు మనోహర్ లకు ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అసోసియేషన్ ఆధ్యక్షుడు హుస్సేన్ పీరా,కన్వీనర్ చంద్రశేఖర్,బాలకృష్ణ ఆభిమానులు రామనాయుడు, నాగరత్నం,తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై స్పందించారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాతినిధ్యం అంతంతమాత్రమేనని, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాదిన వచ్చింది 29 ఎంపీ స్థానాలేనని అన్నారు. దక్షిణాదిన ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీకి అధికారం లేదని, ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని తెలిపారు. అందుకే బీజేపీ ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని... అందుకు డీలిమిటేషన్ అంశాన్ని వాడుకుంటోందని వివరించారు. డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

## ప్రధానమంత్రి జన ఔషధ మందులను సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. మార్చి 07 . పల్లె వెలుగు ప్రధానమంత్రి జనరిక్ ఔషధ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకే లభ్యమయ్యే నాణ్యమైన మందులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివస్ సందర్భంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లోని జనరిక్ మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే బ్రాండెడ్ కంపెనీల మందులను అందుబాటులో ఉంచుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన మంచి బ్రాండెడ్ కంపెనీల ద్వారా తయారుచేసిన మందులను జనరిక్ మందుల దుకాణాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. సాధారణంగా బిపి, షుగర్ ఉన్నవాళ్లకి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూపాయలు అయ్యే మందులు జనరిక్ మందుల దుకాణంలో అతి తక్కువ ధరకే మందులు లభ్యమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నార న్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ కలెక్టర్ వెంట ఉన్నారు ఉన్నారు.



## ప్రజలకు మంచి సేవలందించి పోలీసు గౌరవం పెంపొందించాలి....

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



కర్నూలు పల్లె వెలుగు ...పోలీసుస్టేషన్ లకు వచ్చే భాదితుల పట్ల మర్యాదపూర్వకంగా సున్నితంగా వ్యవహారించాలి.ఇటీవల అనంతపురం జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఎస్సైలలలో 8 మందిని కర్నూలు జిల్లాకు కేటాయించారు. శిక్షణ పూర్తి పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ ఎస్సైలు కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రొబేషనరీ ఎస్సైలకు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా సేవలు అందించి పోలీస్ శాఖ పేరుప్రతిష్టలను ఇనుమడింప చేయాలని సూచించారు. ఇందులో 8 మంది సివిల్ ఎస్సైలలో 7 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నారు. ప్రొబేషనరీ ఎస్సైలను గ్రేహౌండ్స్ మరియు బెటాలియన్, సమస్యాత్మక ప్రాంతాలలో కొన్ని నెలలపాటు విధులకు కేటాయించనున్నారు.

## నేడు ఆత్మకూరులో ఎమ్మెల్యే ప్రజా దర్బార్

### హాజరు కానున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



ఆత్మకూరు మార్చి 7 పల్లె వెలుగు ఆత్మకూరు మండల, మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి శనివారం తహసీల్దార్ కార్యాలయం వేదికగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూప్రజల నుంచి నేరుగా ఎమ్మెల్యే సమస్యలపై వినతులను వ్యక్తిగత, సామాజిక సమస్యలను ప్రజా దర్బార్‌లో తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల, పట్టణ పరిధిలోని అన్ని విభాగాలకు సంబంధించిన సమస్యలపైవినతులు స్వీకరిస్తామన్నారు. శనివారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం వరకు వినతులను స్వీకరించనున్నట్టు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు.

## మహిళా చట్టాల పై విద్యార్థినులకు అవగాహన కల్పించిన: డి.ఎస్.పి ప్రమోద్

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 7 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో శుక్రవారం సాయంత్రం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న సాంకేతికతను అడ్డం పెట్టుకుని అమ్మాయిలపై లైంగిక వేధింపులు జరుగుతున్న పరిస్థితులు ఉన్నాయని అమ్మాయిలు వీటిపై అవగాహన పెంచుకొని ధైర్యంగా ఎదుర్కోవాలని ముఖ్యంగా మానసిక దృఢత్వం కలిగి ఉండాలని డి.ఎస్.పి ప్రమోద్ సూచించారు. అనుకోని విపత్తులు ఎదురైనప్పుడు వెంటనే పోలీసు శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. తిరుపతికి చెందిన ప్రముఖ ఐఐటీ సైకాలజిస్ట్ డాక్టర్ నీరజ విద్యార్థినులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అమీర్ భాష, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కూలీలకు నూరు శాతం పని దినాలను కచ్చితంగా కల్పించాలి



## ఎస్.సి, బిసి సబ్సిడీ లోన్లు పై సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించాలి
## ఫ్రీ ఫోల్డ్ సర్వే వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 7 పల్లె వెలుగు** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉపాధి హామీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, ఫ్రీ ఫోల్డ్ సర్వే పై సంబంధిత శాఖల అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రానున్న వేసవి లో ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పని కచ్చితంగా కల్పించాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఉపాధి పనులు కల్పించడంలో గణపవరం, పాలకొల్లు, పోడూరు, పెంటపాడు, అత్తిలి మండలాలు ప్రగతిలో బాగా వెనుకబడిన ఉన్నాయని అన్నారు. జిల్లాలో అన్ని మండలాలకు సంబంధించి వేసవిలో ప్రతి గ్రామంలోనూ ఉపాధి హామీ కూలీలకు కచ్చితంగా పని కల్పించాలన్నారు. సమ్మర్ స్టోరేజ్, డ్రైన్లు ఇరిగేషన్ ఛానల్లో పని అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఆ దిశగా సంబంధించిన టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాకు సంబంధించి ఎస్సీ, బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు కు అర్హులైన వారిని గుర్తించి నియోజకవర్గ మండల స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. ప్రస్తుతం లాభ దాయకంగా ఉండే మార్గాలపై రుణాలు పొందేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి



అన్నారు. జిల్లాలో పేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారి పేదరిక నిర్మూలనకు నిర్వహించే పి-4 సర్వే త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి - 4 సర్వే చేసేటప్పుడు శ్రద్ధ పెట్టి చెయ్యాలని ఎటువంటి తప్పులు ఉండకూడదని అన్నారు. శని, ఆదివారములు రెండు రోజులు సర్వే నిర్వహించాలన్నారు. తాను కూడా ఫీల్డ్ కి వచ్చి తనిఖీ చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు. గూగుల్ మీట్ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా ఏపీ డి.సుజాత, ఏపీ డి సి బి జి.కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర (జనరిక్ మందులు షాపు) ద్వారా నాణ్యమైన అన్ని రకాలు మందులు కొనుగోలుపై 80 శాతం డబ్బులు ఆదా అవుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.







**దేశంలో 15 వేలు జనరిక్ మందులు షాపుల ద్వారా ప్రజలకు రూ.7,500 కోట్ల రూపాయలు ఆదా కలుగుతుందన్నారు.**
**జనరిక్ మందులు షాపుల ఏర్పాటు ద్వారా యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు**
**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ...**

**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 07 పల్లె వెలుగు** శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఏదుట - కోపల్లె వారి కాంప్లెక్సులో షాపు నెంబరు 16 లో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ( జనరిక్ మందులు షాపు) ను కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంయుక్తంగా సందర్శించారు. షాపులో ఉన్న అన్ని రకాల మందుల ను పరిశీలించి, ప్రతి రోజు వచ్చి మందులు కొనుక్కునే ప్రజలతో వారు మాట్లాడారు. జనరిక్ మందులు షాపుకు వచ్చి ప్రతిరోజు మందులు కొనుగోలు చేసుకునే ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. మందులు మంచి క్వాలిటిగా ఉంటున్నాయని, బాగా పనిచేస్తున్నాయని బయట మార్కెటు కన్నా 80 శాతం డబ్బులు ఆదాయం అవుతుందని చెప్పడంతో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఖర్చులను తగ్గించడానికి, ప్రత్యేకించి నిరుపేదలు మరియు మధ్యతరగతి వర్గాల వారికి ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర ద్వారా నాణ్యమైన మందులు కొనుగోలు ద్వారా 80 శాతం డబ్బు ఆదాఅవుతుందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో 15 వేల షాపులు ఉన్నాయని, మన ఆంధ్రప్రదేశ్ లో 280 షాపులు ఉన్నాయన్నారు. రానున్న కాలంలో దేశవ్యాప్తంగా షాపుల సంఖ్య 25 వేలు పెంచుతామని, జనరిక్ మందుల షాపుల ద్వారా దేశంలో 7,500 కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందన్నారు. మంచి బ్రాండెడ్ కంపెనీలు తయారు చేసిన మందులు తక్కువ ధరలకు లభించడం వలన ప్రజల్లో అపోహలు అనుమానాలు ఉన్నాయని, వీటిని తొలగించడానికి ప్రజలకు అవగాహన, చైతన్యం కలిగించిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జనరిక్ షాపులు ఏర్పాటు కొరకు నిరుద్యోగ యువత ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని, అర్హతలను పరిశీలించి వెనువెంటనే షాపులు ఏర్పాటు చేసుకునుటకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. కిడ్నీ, లివరు, గుండె, కేన్సరు, అన్ని రకాల వ్యాధులకు రెండు వేలుకుపైగా మందులు దొరుకుతాయన్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబాలుతో పాటు ఉన్నత కుటుంబాలు వారు కూడా వినియోగించుకోవాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మంచి బ్రాండు ఉన్న కంపెనీలు తయారైన క్వాలిటీ మందులను కొనుగోలు చేసుకున్నట్లయితే బయట మార్కెటుతో పోల్చితే 100 రూపాయలు అయ్యేది కేవలం 20 రూపాయలకే మందులు కొనుక్కోవచ్చునన్నారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్ర షాపులు ఏర్పాటు చేసుకునుటకు యువతీ, యువకులు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకుని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. షాపులు ఏర్పాటుకు వివిధ బ్యాంకులు విరివిరిగా రుణాలు మంజూరు అవుతాయని, ప్రతిరోజు అమ్మకాలపై 20 శాతం కమీషను ద్వారా ఆదాయం వస్తుందని, ప్రతినెల ప్రోత్సాహం కింద 20 వేల రూపాయలు అందజేస్తామన్నారు. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ వద్ద జనరిక్ షాపులు ద్వారా మందులు కొనుగోలు వలన కలిగే లాభాలు హోర్డింగ్స్, గోడ పత్రికలు ద్వారా ప్రచారాలు చేయిస్తామని, పేషెంట్లకు వారి బంధువులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి. భానూ నాయక్,జిల్లా డ్రగ్ కంట్రోలరు అధికారి షేక్ అభిత్ ఆలీ,జనరిక్ షాపు నిర్వాహకులు జి.చంద్రసుధీర్, జి.రాధ, మందులు కొనుక్కునే ప్రజలు,స్థానిక ప్రజలు,పాల్గొన్నారు

# చేనేత సొసైటీల అవకతవలపై విచారణ

**రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**
**చేనేతల అభివృద్ధికి ప్రాధాన్యం**
**2014-19 నాటి పథకాలతో కొత్త పథకాలు నేతన్నల కోసం అమలు**
**రూ.120 కోట్లతో ఎన్ఆర్ఎల్ఎం పథకం అమలు**
**నేడు(8న శుక్రవారం) సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం**
**రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటు**
**అసెంబ్లీలో మంత్రి సవిత**

**అమరావతి : చీఫ్ బ్యూరో మార్చి 7 పల్లె వెలుగు** అనంతపురం చేనేత సహకార సంఘాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై ప్రభుత్వం విచారణ చేపట్టిందని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రంలో చేనేతలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గురువారం ఏపీ అసెంబ్లీలో చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సభ్యులు అడిగిని ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. చేనేతల అభివృద్ధికి 2014-19 నాటి పథకాలను మరోసారి అమలు చేయనున్నట్లు తెలిపారు. నేషనల్ రూరల్ లైవ్లీ మిషన్ లో భాగంగా సెర్ప్ ఆధ్వర్యంలో రూ.120 కోట్లతో నేతన్నలకు పని కల్పించడంతో పాటు ఆర్థికాభివృద్ధిని కల్పించనున్నామన్నారు. ఈ పథకాన్ని శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్ఎచ్డీసీ పథకం ద్వారా 15 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేస్తున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి పెన్షన్లు పెంచామన్నారు. త్రిఫ్ట్ పథకం కింద రూ.5 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ చేనేతలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించనున్నామని, ఇందుకోసం బడ్జెట్ లో రూ.200 కోట్లు కేటాయించామని తెలిపారు. 2024-25లో రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. త్రిఫ్ట్, ముద్రా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో చేనేతలకు రూ.138 కోట్లు కేటాయించామన్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా వీవర్ శాలల ఏర్పాటు** త్వరలోనే చేనేత సహకార సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన వీవర్ శాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో వీవర్ శాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.



దీనిలో భాగంగా కర్నూలు, విజయనగరం ఎంపీలు తమ నియోజక వర్గాల్లో వీవర్ శాలల ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు మంజూరు చేశారన్నారు.

**చేనేత సొసైటీల అవకతవకలపై విచారణ** అనంతపురంలోని పలు చేనేత సహకార సంఘాల్లో అవకతకులపై ప్రభుత్వం స్పందించిందని సభకు మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే విచారణ చేపట్టామన్నారు. సొసైటీల ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆప్కో ద్వారా నేతన్నలకు చెల్లించాల్సిన బకాయిలు త్వరలో చెల్లిస్తామని మంత్రి సవిత తెలిపారు.

## నగరంలోని అన్ని ప్రాంతాలలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం.
### స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 7 పల్లె వెలుగు** తిరుపతి నగరంలోని ఏ ప్రాంతంలో ఏమి జరిగినా తెలిసేలా అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భాగంగా నగరంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను శుక్రవారం ఉదయం స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ, పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు. పలు మార్పులను అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐ.సి.సి.సి)ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో అన్ని ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. ముఖ్యంగా నగరంలోని ఏమి వస్తున్నాయి, వెళుతున్నాయి, తెలుస్తాయని తెలిపారు. నగరంలో ఎక్కడైనా రోడ్లపైన చెత్త వేసినా, చెత్త వాహనాలు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయి, ఫుట్ పాత్ లు ఆక్రమించినా, ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, ఏవైనా నేరాలు జరిగినా తెలుసుకుని అరికట్టేందుకు వీలుంటుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ.రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి లు బాలాజి, మూర్తి, స్మార్ట్ సిటీ, పోలీసు, ఏఈకామ్ ప్రతినిధులు అన్నారు.

## అనధికారాలే లేఔట్ లపై టి.సి. వరుణ్(అహుడా) ఉక్కు పాదం

**అనంతపురం పల్లె వెలుగు మార్చ్** అనంతపూర్- హిందూపురం అథారిటీ( అహుడా) పరిధిలో అనధికార లేవట్లపై టీ. సీ. వరుణ్ కన్నేర చేసారు.25 ఫిబ్రవరి అహుడా అధికారులతో సమావేశం నిర్వహించి, అక్రమంగా వేసిన లేవట్ల పై చర్య తీసుకోవాలని ఆదేశించారు. చైర్పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశాల మేరకు 2 ఈడి బృందాలు అక్రమ లేవట్లపై చర్యలకు ఉపక్రమించారు. మూడు లేవోట్లలో సరిహద్దు రాళ్లను తొలగించారు.



## పొంగూరులో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



**మద్రిపాడు మార్చి 07 పల్లె వెలుగు :** మద్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామంలో పొంగూరు మెయిన్ అంగన్వాడి సెంటర్లోఅంగన్వాడి కార్యకర్తలు ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళా మణి నీకు ఎంతటి సహనమని ఎన్ని ఆశ భంగం గ ఎదురవని అవనీల వదిలిపెట్టవుగా నీ చిరునవ్వుని మహిళలు ఎందులో తక్కువ కాదని ప్రతి రంగంలోనూ ఉంటూ వారి యొక్క ప్రతిభను నిరూపిస్తున్నారు మహిళలు వారు త్యాగాల్ని గుర్తింపుగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు మరియు అన్ని పరిస్థితులలో వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు స్త్రీలను గురించి మరింత తెలుసుకోవడానికి తన చిన్నతనం నుండి ఒక శ్రీ తన జీవితంలో అనేక పాత్రలను పోషించుతూ వస్తుంది పెళ్లయ్యాక భార్య తల్లి అవుతుంది మహిళా హక్కుల గురించి తన ప్రాముఖ్యతను తెలియజేస్తుంది , మహిళలు అన్ని పాత్రల్లో తన ప్రతిభను గుర్తిస్తారు మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, పి సులోచన ఆర్ ధనలక్ష్మి ,పి మస్తానమ్మ ,పి. పెంచల లక్ష్మ ఈశ్వరమ్మ పిల్లలు తల్లిదండ్రులు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు,

## జనవాసంలో జింక



**కుప్పం పల్లె వెలుగు మార్చి 7 :** చిత్తూరు జిల్లా కుప్పం మండల పరిధిలోని అటవీ ప్రాంతం నుంచి జింక జనవాసంలోకి వచ్చింది. అటవీ ప్రాంతంలో జింకకు ఆహారం లేక ఊర్లోకి వచ్చి ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో గల 22 వ వార్డులో జింక అటవీ ప్రాంతం నుంచి అదుపుతప్పి వచ్చిందని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అటవీ శాఖ అధికారులు అక్కడ చేరుకుని జింకను ఆటో లో తీసుకెళ్లి దట్టమైన అడవుల్లో వదిలిపెట్టారు.

## కేంద్రియ విద్యాలయం ను పరిశీలించి మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి



**డోన్ పల్లె వెలుగు మార్చి 07** మన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ పట్టణం లో ప్రారంభం కానున్న కేంద్రీయ విద్యాలయం కొరకు ఏర్పాటు చేసిన భవనాన్ని మరియు కియా సెంటర్ ను శుక్రవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డోన్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,డోన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి,నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్,యూత్ విభాగం అధ్యక్షుడు రాజవర్ధన్ ,కౌన్సిలర్లు,కోప్షన్ మెంబర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్రమైన మాసం డిఎస్పి ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని జామియా మసీదులో శుక్రవారం సాయంత్రం ముస్లీం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు డిఎస్పీ ప్రమోద్ ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లీం సోదరులందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు రంజాన్ నెల చాలా పవిత్రమైనదిగా కఠినమైన ఉపవాసాలతో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలతో ఆధ్యాత్మికంగా ఉంటారన్నారు అనంతరం మత పెద్దలు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సాదిక్, హకీమ్, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.
మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సాదిక్, హకీమ్, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వారికి, షెడ్యూల్ తెగల వారికి అందే సహాయం పూర్తి స్థాయి లో అందాలి : జిల్లా కలెక్టర్



**అనంతపురం(పల్లె వెలుగు ) మార్చ్** షెడ్యూల్ కులాల వారికి, షెడ్యూల్ తెగల వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహకారాలు, పూర్తిస్థాయిలో అందేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ కమిటీ జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని సంబంధిత అధికారులతో నిర్వహించారు.

## రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయి: మంత్రి నారా లోకేశ్

టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు. ఈ ఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (%ూ=జూ%), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7 వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన (%=జు%) అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. ఇందులో భాగంగా సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యూవబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. “ఆంధ్రప్రదేశ్ లో రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఏపీ ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలకు ఎంవోయూ దోహదపడుతుంది. క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతం చేయాలన్నదే మా లక్ష్యం.

# పెళ్లి చేస్తే 30000, రూపాయలు డీజే కి ఇవ్వాల్సిందే



**ఆ డబ్బులు లేక పేదవాళ్లు పెండ్లి ఎట్లా చేయాలి అని ఆలోచిస్తారు,,,,, గ్రామీణ ప్రాంతాలలో రాత్రి 10: గంటల నుండి ఉదయం 5 గంటల వరకు డీజే లు మోగుతుంటాయి,,,, పోలీస్ అధికారులు డీజే కు పర్మిషన్లు ఎలా ఇస్తారు,,,,,,, వాటి పైన దృష్టి పెట్టండి , ,,,,, కోనేరు నాగేంద్రప్రసాద్, ,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 7 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాలలో డీజే సౌండ్లతో ప్రజలు విసుగెత్తి ఒక రకమైన హింసకు గురవుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఒక్కోచోటు రెండు మూడు డీజెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. డీజేల అత్యధిక సౌండ్ తో ప్రజలు నిద్రపోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఒక్కరూ ఈ సౌండ్లను వ్యతిరేకిస్తున్నా. ప్రశ్నించలేకపోతున్నారు. ప్రశ్నిస్తే వ్యతిరేక పరిస్థితులు, ఘర్షణలు వస్తున్నాయి. పోలీసులు ఈ సమస్య తెలిసి కూడా ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. డిజేలు ఏర్పాటు చేసుకోవడానికి డిఎస్పీ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఒక్క డిజె కూడా డిఎస్పి నుండి అనుమతి తీసుకోవడం లేదు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 5: గంటల వరకు డీజే ల మోతతో విద్యార్థులు చదువుకోలేని పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం విద్యార్థులకు ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి కాబట్టి డిఎస్పీ వెంటనే ఎమ్మిగనూరు మరియు గ్రామీణ ప్రాంతాలలో డీజేలు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ డీజే ల శబ్దాలతో ప్రజల గుండెల్లో దడ పుట్టిస్తోందని ఇళ్ళలోని సామాన్లు కూడా అదురుతున్నాయని ప్రజలు భాధపడుతున్నారు. ముసలి వాళ్లు, పిల్లలు నిద్రలేని రాత్రులు గడుపుతూ అనారోగ్యం పాలవుతున్నారు. డిజే నిర్వాహకులు ఇవేవీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. పోలీసులు కూడా డీజే నిర్వహణ దారుల నుండి డబ్బు వసూలు చేసుకుంటూ ఉండడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. జిల్లా ఎస్పీ కల్పించుకొని విద్యార్థులను, ప్రజలను దృష్టిలో ఉంచుకొని డీజేలను



నిలిపివేయాలని కోరుతున్నారు



## స్మశాన వాటిక స్థలం పరిశీలన : తహాశీల్దార్



**శిరివెళ్ల** : మండల పరిధిలోని గుంపురమానుదిన్నె గ్రామంలో స్మశాన వాటికకై గ్రామస్తులు పెట్టుకున్న అర్జీ మేరకు స్థలం పరిశీలించినట్లు తాసిల్దార్ పుష్పకుమారి తెలిపారు. ఆర్ఐ రాఘవేంద్ర కుమార్ వీఆర్వో ఆధ్వర్యంలో స్థలాన్ని పరిశీలించి గ్రామస్తుల అభిప్రాయాన్ని సేకరించి నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్ గారికి పంపనున్నట్లు తెలిపారు.అలాగే శిరివెళ్ల గ్రామంలోని మాజీ కరణం పొజిషన్ సర్టిఫికెట్ కోసం పెట్టుకున్న అర్జీ మేరకు మాజీ కరణం సుబ్బారావు గారి నివాసం వద్దకు విచారణ నిమిత్తం వెళ్లగా ఆయన అందుబాటులో లేరని ఆర్ ఐ రాఘవేంద్ర కుమార్ మరియు విఆర్ఓ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఆర్ఐ మరియు వీఆర్వోల విచారణ రిపోర్టు వచ్చిన వెంటనే పొజిషన్ సర్టిఫికెట్ అర్జీ పై తదుపరి ఆదేశాలు ఉంటాయని ఈ సందర్భంగా తాసిల్దార్ పుష్పకుమారి సూచించారు.

## ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే
## రూ.700 కోట్ల అవినీతి: ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు మార్చి 7** వైసీపీ హయాంలో నిరుపేదలకు ఇంటి నివాస స్థలాలు, ఇల్లు కట్టించే విషయంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు సుమారు రూ.700 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆరోపించారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రొద్దుటూరు హౌసింగ్ అక్రమాలపై విచారణ జరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విజిలెన్స్ విచారణ నామమాత్రంగా సాగిందని ప్రత్యేక అధికారితో విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాలని ఆయన కోరారు.

# జాతీయ రహదారి భూసేకరణ పనులు పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప, చీప్ బ్యూరో మార్చి 7 పల్లె వెలుగు** జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ లో జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు తో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలన్నిటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణంకు ఎంతో ప్రాదాన్యతనిస్తున్న దృష్ట్యా జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టుల జాతీయ



రహదారుల భూసేకరణకు సంబంధించి అవరోధాలను అధికమించి పనులు వేగవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహాశీల్దార్లు, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పనుల త్వరితగతిన పూర్తవడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పెండింగ్ పనులు సంబంధిత ఆర్డీఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టైటిల్ వివాదాలు, రెవిన్యూ భూ వివాదాలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ప్రజలతో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ సేకరణ చట్టం, పెండింగ్ ఆర్%డ%ఆర్ సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో ఆటంకాలు రాకుండా త్వరితగతిన పూర్తి చేసేందు చర్యలు తీసుకోవాలని అన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ జాతీయ రహదారి భూసేకరణ పనుల పురోగతి పై ఆయా పనుల వారిగా అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ నేషనల్ హైవేస్ అధికారులు, పులివెందుల ఆర్టీవో చెన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ,,బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఏడుకొండలు కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎగువ అహోబిలంలో ఘనంగా యోగానంద గరుడ విమానం ఉత్సవం..



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 7 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎగువ అహోబిలం క్షేత్రంలో శ్రీ జ్వాలా నరసింహస్వామి గరుడ విమాన ఉత్సవాన్ని వేద పండితులు ఘనంగా నిర్వహించారు. గరుడ పట్టణం పై శ్రీ జ్వాల నరసింహ స్వామి వారిని అలంకరించి మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఎగువ హనుమంత వాహనము దిగువన సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన దేవదేవుడు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నంద్యాలలో రోడ్డు ప్రమాదాల కారణంగా మరొక ప్రాణహాని జరగకూడదని స్పందించి ఇచ్చిన హామీని డబరాల మసీద్ సర్కిల్ నందు 24 గంటల్లోనే తక్షణమే స్పీడ్ బ్రేకర్లు వేయించిన ఎన్.ఎం.డి. ఫిరోజ్ కి కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు



**నంద్యాల ప్రతినిధి :-మార్చి 07 పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలోని ప్రియాంక నగర్ సమీపంలోని డబరాల మస్జీద్ సర్కిల్ వద్ద భారీ వాహనాల రద్దీ కారణంగా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ దృష్టికి తీసుకురాగానే, ఆయన తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. ఈ ప్రాంతంలో పాఠశాలలు, కళాశాలలు, మసీదు, చర్చిలు, బస్ స్టాండ్, మున్సిపల్ కార్యాలయం, వ్యాపార కేంద్రాలు ఉండటంతో వేలాది మంది ప్రజలు రోజూ ఈ మార్గంలో ప్రయాణిస్తారు. గత 20 ఏళ్లుగా స్పీడ్ బ్రేకర్లు వేయించాలని ప్రజలు కోరినా, గత పాలకులు



నిర్లక్ష్యం వహించారు,ఫలితంగా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. రంజాన్ సందర్భంగా మసీదుకు వెళ్లే ముస్లిం సోదరులు ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోయే ప్రమాదకర పరిస్థితి ఉందని కావున ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వేయించాలని స్థానికులు చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఎన్.ఎం.డి. ఫిరోజ్ , తక్షణమే ఆర్ %డ% బీ అధికారులతో చర్చించి, స్పీడ్ బ్రేకర్లు వేయించేలా చర్యలు తీసుకున్నారు. ఈ చర్యపై స్థానిక మతపెద్దలు, వ్యాపారస్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్ ఎం.డి. ఫిరోజ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ సమస్యను గత పాలకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు. కానీ, ఎన్ ఎం డి. ఫిరోజ్ స్పందించిన తీరుకు మేం కృతజ్ఞులమని వారు కేవలం 24 గంటల్లోనే తమకు ఇచ్చిన హామీని నిజం చేశారని వారిని కొనియాడారు ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చొరవ తీసుకోవడం, ప్రజాప్రయోజన పాలనకు నిదర్శనమని ఈ సందర్భంగా స్థానికులు తెలిపారు.లిఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సర్దార్ మారుతి,ప్రసాద్,అలీ,మాబాషా డబరాల మస్జీద్ మౌలాన , పాస్టర్లు స్థానిక వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## శిశిరం చిన్నగా వెళ్ళుతుంది...!!

ఆకులు తిన్న శిశిరం చిన్నగా జారుకుంటుంది
కడుపు ఉబ్బరమై కదులుతుంది
అందమైన చెట్ల ఆకుల ఈకలు ఊడ్చి
వనమునంతా బోడిగుండు చేసి వెళ్ళుతుంది...
చెట్ల ఆకులు కన్నీటిలా రాలిపోతుంటే
నిల్వ గూడు లేక పక్షులన్నీ ఏడుస్తుంటే
ఎండిన మాను పై తనువులంతా కాలుతుంటే
తాను సృష్టించిన విలయమేనని కన్నీరు కార్చింది..
వచ్చే ఎండలకు భయమేసిందో ఏమో
సూర్యుడి మీద కోపముతో అలిగింది ఏమో
వసంతుడికి సమాధానం చెప్పలేక పోయిందా
రాల్చిన ఆకులు చిగురించడం నచ్చక వెళ్ళిందా..
లేత చిగుళ్ళు మరిగిన కోయిల కంఠం పలకరిస్తే
శ్రావ్య మైన కూతలు కఠోరంగా తోచెనా
చిగురించిన వేప పువ్వు ఎక్కిరించెనా
మామిడి కాయల పులుపు రుచి సహించలేదా...
రాలే ఆకు చేప్పే తత్వము బోధపడిందా
చిగురించే చిగుర్లు సత్యమును బోధించెనా
కాలం గమనం నేర్పిన పాఠము తెలుసుకుందా
కాలపు కుబుసం కొత్త వస్త్రము ధరించాలనా..
ప్రకృతి ధర్మము జ్ఞాన బోధ గావించిదా
అశాశ్వతమైనది ఏది లేదని తెలిసిందా
మార్పులు చేర్పులు నిత్యం పరిరక్షిస్తుంటే
వనదేవత జాలిపడి నిన్ను పొమ్మని చెప్పిందా..
భూమిని శుభ్రం చేసే ఈ తరుణంలో
కొత్తగా సింగారించే సమయం ఆసన్నమైతే
వాయుదేవుడు రాల్చిన ఆకులు ఎండిపోగా
ఇంకా ఉండే అర్హత లేదని శిశిరం వెళ్ళుతుంది..

**కొప్పుల ప్రసాద్**
**నంద్యాల 9885066235**

# సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం మార్చి 7 పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (07.03.2025) శ్రీసాయి నృత్యకళాశాల, నందికొట్కూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో మహాగణపతిం. నమో నమో నటరాజ, అయిగిరినందిని, శివతాండవం తదితర గీతాలకు ఎం. అమృతవర్షిణి, ఎస్. అక్షయ్య, కె. వెంకటపూజిత, డి. సాయిలక్ష్మి, ఎన్. వరలక్ష్మి, జె. రామతులసి, బి. సర్వజ్ఞ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ ? పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## ఎక్సైజ్ కార్యాలయంలో రభస... నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యేపై హైకమాండ్ ఫైర్

ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో నానా హంగామా చేసిన నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుపై పార్టీ అధిష్ఠానం మండిపడింది. అరవిందబాబు నిన్న ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి, అక్కడ తన విపరీత చేష్టలతో రభస సృష్టించారు. ఆ సమయంలో ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ కార్యాలయంలో లేరు. కాగా, ఎమ్మెల్యే అరవిందబాబు కమిషనర్ ఛాంబర్ లోకి వెళ్లి ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించారు. సోఫాలో కొంత సేపు కూర్చుని, ఆపై నేలపై పడుకుని అధికారులను హడలెత్తించారు. అధికారులు తాను చెప్పినట్టు చేయాలన్నారు. అసలేం జరిగిందంటే... నరసరావుపేట ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న 10 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించి, వారి స్థానంలో తాను చెప్పిన వారిని నియమించాలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ కు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వినతిపత్రం ఇచ్చారు. అప్పుడు సమయం మధ్యాహ్నం ఒంటి గంట. తాను మరో గంటలో వస్తానని, అపాయింట్ మెంట్ ఆర్డర్స్ రెడీగా ఉంచాలని హుకుం జారీ చేశారు. వినతి పత్రాన్ని పరిశీలించాల్సి ఉందని కమిషనర్ చెప్పినా, ఎమ్మెల్యే వినిపించుకోలేదు. అక్కడ్నించి వెళ్లిపోయి మళ్లీ 3 గంటల సమయంలో కమిషనర్ కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో కమిషనర్ నిశాంత్ కుమార్ కార్యాలయంలో లేరు. దాంతో అరవిందబాబు రచ్చ చేశారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఫోన్ చేసినా అరవిందబాబు నుంచి స్పందన లేదు. ఆఖరికి మంత్రులు, ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా అరవిందబాబు వారికి బదులివ్వలేదు. చివరికి కమిషనర్ నిశాంత్ కుమార్ కార్యాలయానికి వచ్చి... రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ నరసరావుపేట ఐఎంఎల్ డిపో మేనేజర్ కు ఆదేశాలు ఇవ్వడంతో అరవిందబాబు సంతృప్తి చెంది అక్కడ్నించి నిష్క్రమించారు. అరవిందబాబు దాదాపు 3 గంటల పాటు కమిషనర్ కార్యాలయంలో చేసిన రభస టీడీపీ హైకమాండ్ దృష్టికి వెళ్లింది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రేపు పరేడ్ గ్రౌండ్ వేదికగా ఇందిరా మహిళా శక్తి మిషన్- 2025 విడుదల

ఈ ఏడాది మహిళా స్వయం సహాయక బృందాల విజయాలతో పాటు భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశిస్తూ ఇందిరా మహిళ శక్తి మిషన్ - 2025 మహిళల ఆర్థిక స్వేచ్ఛ, ఉపాధి కల్పన, సంపద సృష్టి పై ఫోకస్ ఐకమత్యమే మహాబలం అనే నానుడిని నిజం చేసేలా ఒకే గొడుగు కిందకు గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాలు స్వయం సహాయక సంఘాల పరిధిని విస్తృతపరిచేలా సభ్యుల అర్హత వయసు పెంపు కిశోర బాలికలు, వయోవృద్ధుల ఆర్థిక భద్రత, సామాజిక మద్దతు కోసం నూతన స్వయం సహాయక సంఘాలు సభ్యుల కనీస వయస్సు 18 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు తగ్గింపు, గరిష్ట వయసు 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంపు **ఈ ఏడాది విజయాలు** మహిళా సంఘాలకు రూ. 21,632 కోట్ల రుణాలు 2,25,110 సూక్ష్మ, మధ్య తరహా సంస్థల ఏర్పాటు రూ. 110 కోట్లతో 22 జిల్లాల్లో చురుకుగా ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి 214 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్ తో అనుసంధానించడం కోసం మాదాపూర్ లోనీ శిల్పారామంలో రూ. 9 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫామ్ కుట్టే పనిని అప్పగించడం ద్వారా రూ. 30 కోట్ల ఆదాయం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు. అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో ఇప్పటికే రూ. 634 కోట్ల విలువగల 23,701 పనులు

మహిళా సంఘ సభ్యులకు రెండు లక్షల రుణ బీమా, 10 లక్షల ప్రమాద బీమా 400 మందికి రూ. 40 కోట్ల ప్రమాద బీమా చెల్లింపు 32 జిల్లాల్లో అందుబాటులోకి 32 మొబైల్ ఫిష్ రిటైల్ ట్రక్కులు, ప్రతి ట్రక్కుపై ఆరు లక్షల సబ్సిడీ మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కి ఏర్పాట్లు మహిళా సంఘాల ద్వారా 600 ఆర్టిసి అద్దె బస్సుల నిర్వహణ 32 జిల్లాల్లో మహిళా సమాఖ్యల పెట్రోల్ బంకులు తెలంగాణ మహిళా శక్తికి మరింత ఊతమిచ్చేలా ఇందిరా మహిళ శక్తి మిషన్ - 2025

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ..





**ములుగు జిల్లా ప్రతినిది, పల్లె వెలుగు మార్చి** ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ హైస్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. కవిత అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకలకు ములుగు ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర్ రావు హాజరై మాట్లాడుతూ..ప్రతీ విషయంలోనూ పురుషులతో సమానంగా మహిళలు ముందుకు దూసుకెళ్తున్నారనీ,అన్ని రంగాలలో విజయం సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన ఆట పాటలలో గెలుపొందిన పేరెంట్ మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్ మహిళలు పాల్గొన్నారు.

# మోసపోయం గోసడుతున్నాం: రైతులు




### సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి దుఃఖంతో ఉన్నరైతులను ఓదార్చిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గుల్లపు మచ్చేందర్

**నారాయణఖేడ్ మార్చ్/7/ ,పల్లె వెలుగు** అనంతరం ఆయన మాట్లాడుతూ చేతుకి అందకుంట పోతున్న పంటను చూసి విలపిస్తున్న రైతన్నను చూసి చలించి మండలంలోని కల్హేర్ మండలంలోని మార్డి,కృష్ణపూర్,ఇంద్రనగర్,కల్హేర్ గ్రామాలలో సుమారు 1000 ఎకరాలకు పైగా వరి మరియు జొన్న పంట సాగునీరు లేక మరియు బోరు బావుల దగ్గర కూడా నీరు లేక ఎండి పోవటం జరిగింది.రైతుకు సుమారు ఎకరాకు 30వేల రూపాయల వరకు నష్టం జరుగుతుంది.కనుక అధికారులు స్పందించి నలవాగులో సరిపడ నీరు ఉన్న చివరి ఆయకట్టు వరకు నీటిని అందించక పోవటం వలన రైతన్నలు గోస పడుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను కాపాడుకోవాలి అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రే నాయక్, కృష్ణపూర్ తాజా మజి సర్పంచ్ కిష్టారెడ్డి, ఆకుల రాములు, కుమ్మరి భూమయ్య, చెన్నారెడ్డి, తుకారం, గుర్రపు జ్ఞానేశ్వర్, రమేష్, శ్రీనివాస్, అనుమల తుకారాం, సైదులు, రైతు సోదరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉమా బిన్నీరైస్ మిల్ తనిఖీ చేసిన అధికారులు. (పౌర. స ) బి రాంపతి

### 2,16,98,407/- విలువ గల ధాన్యాన్నిరైస్ మిల్లు వారు పక్కదారి పట్టించినట్లు గుర్తించారు.



**ములుగు జిల్లా న్యూస్: ఫిబ్రవరి 7, పల్లె వెలుగు** మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలోని ఉమా బిన్ని రైస్ మిల్ వారు 2023 24 ఖరీఫ్ మరియు రబీ కాలానికి సంబంధించిన సుమారు 604. 628 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉంది. ఇట్టి విషయమై జిల్లా పౌరసరఫరాధికారి బి. రాంపతి గారు , డిప్యూటీ తహసిల్దార్ (పౌ.స) నితీష్, రామ్ చందర్ గార్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ గారు మరియు జిల్లా రైస్ రైస్ మిల్లర్ సంఘం ప్రతినిధుల తో సంయుక్తంగా ఉమా బిన్ని రైస్ మిల్ ని తనిఖీ చేయగా సుమారు రూ. 2,16,98,407/- విలువ గల ధాన్యాన్ని రైస్ మిల్లు వారు పక్కదారు పట్టించినట్టు గుర్తించినారు . కావున అధికారులు ఇట్టి మిల్లును పంచుల సమక్షంలో సీజ్ చేసి అట్టి మిల్లు యజమాని అయిన శ్రీమతి భుఖ్య ఉమాదేవి పై క్రిమినల్ కేసు నమోదు చేయించినారు.

### టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు కరపత్రం ఆవిష్కరణ.



**కేసముద్రం, మార్చి 07 , పల్లె వెలుగు** మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా నేడు నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య, కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న మహిళా సదస్సుకు ఉపాధ్యాయినీలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. “దశాబ్దాల పోరాటాలు - మహిళాభ్యుదయ పరిణామాలు” అనే అంశంపై తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత అదనపు కార్యదర్శి, రచయిత జూపాక సుభద్ర ప్రసంగించనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, రమేష్, శ్రీనివాస్, అప్పాల నాగరాజు, శిరీష, రోజారాణి, పద్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డుకు బాలాజీ విద్యార్థిని తీర్థాల మధునిత 9వ తరగతి ఎంపిక.



**ములుగు జిల్లా ప్రతినిధిపల్లె వెలుగు** మధునితను అభినందించిన బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి గారు

**అంశం: ఆటోమేటిక్ స్పీడ్ కంట్రోల్ ఆఫ్ వెహికల్ యూజింగ్**

**ఆర్ ఎఫ్ జి ఎస్ ఎం.** ఇన్స్పైర్ అవార్డు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన పోటీలలో ఇన్స్పైర్ అవార్డు స్కీం 2024 -25 సంవత్సరం గాను బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని తీర్థాల మధునిత %ణ% /0 రామన్న ఆటోమేటిక్ స్పీడ్ కంట్రోల్ ఆఫ్ వెహికల్ యూజింగ్ ఆర్ ఎఫ్ జి ఎస్ ఎం. ఐడియా ఎంపికైంది ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలగాని రజనీకాంత్ గారు విద్యార్థిని మధునితను , గైడ్ టీచర్ పద్మ సుకృత మేడం గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ




తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ అధికారుల భారీ బదిలీలు జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు పలువురు ఐపీఎస్ అధికారులను నూతన పదవులకు నియమించారు.

బదిలీ అయిన ఐపీఎస్ అధికారులు:
రామగుండం పోలీస్ కమిషనర్ %-% అంబర్ కిషోర్ ఝా
వరంగల్ పోలీస్ కమిషనర్ %-% సన్‌ప్రీత్ సింగ్
ఇంటెలిజెన్స్ ఎస్పీ %-% సింధు శర్మ
కామారెడ్డి ఎస్పీ %-% రాజేష్ చంద్ర
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ %-% సాయి చైతన్య
కరీంనగర్ పోలీస్ కమిషనర్ %-% గౌస్ ఆలం
ఆదిలాబాద్ ఎస్పీ %-% అఖిల్ మహాజన్
నార్కోటిక్ బ్యూరో ఎస్పీ %-% రూపేష్
భువనగిరి డీసీపీ %-% అక్షాన్ష్ యాదవ్
సంగారెడ్డి ఎస్పీ %-% పంకజ్ పరితోష్
సిరిసిల్ల ఎస్పీ %-% గీతే మహేష్ బాబా సాహెబ్
వరంగల్ డీసీపీ %-% అంకిత్ కుమార్
మంచిర్యాల డీసీపీ %-% భాస్కర్
పెద్దపల్లి డీసీపీ %-% కరుణాకర్
సెంట్రల్ జోన్ డీసీపీ %-% శిల్పవల్లి
సూర్యాపేట ఎస్పీ %-% నరసింహ
సీఐడీ ఐజీ %-% ఎం. శ్రీనివాసులు
సీఐడీ ఎస్పీ %-% పి. రవీందర్
%హా×దీ% ఎస్పీ %-% వై. సాయిశేఖర్
అడిషనల్ డీజీపీ (పర్సనల్) %-% అనిల్‌కుమార్
ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ %-% చేతన ఈ బదిలీలతో రాష్ట్ర పోలీస్ విభాగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వ విధానాల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ బదిలీలు నిర్వహించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యా సార్



**ములుగు జిల్లా బ్యూరో : మార్చి 7 పల్లె వెలుగు** జంగాలపల్లి (ములుగు జిల్లా): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఈరోజు ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామంలో తన అనుచరుడు ఇంజపెల్లి నవీన్ సోదరుడు అనిల్- సాగరిక ల వివాహ మహోత్సవ విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను శతమానం భవతి, దీర్ఘసుమంగళీభవః అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, సోషల్ మీడియా టీం ములుగు కన్వీనర్ కొడారి గణేష్ యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శ్యాంబాబు, రొంటాల బిక్షపతి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

**వెల్దండ,మార్చ్,08 పల్లె వెలుగు** దశాబ్దాల కాలంగా మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటిక రామస్వామి, పోలే రాజు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల కాలంగా అలుపెరుగని పోరాట ఫలితమే ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణ అని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమ కష్టాలు తెలిసినది కాబట్టే వర్గీకరణకు మద్దతు ప్రకటించాలని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయం యావత్ మాదిగ ప్రపంచం రేవంత్ రెడ్డికి కృతజ్ఞులై ఉంటారని సందర్భంగా వారు గుర్తు చేశారు. స్వార్థ రాజకీయాల కోసం కొన్ని రాజకీయ శక్తులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన చివరికి మాదిగల ఆకాంక్షన నెరవేరిందని ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం జరిగిన ధర్మ యుద్ధంలో అంతిమ విజయం మాదిగ లేదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈనెల 6న జరిగిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్లో ఏబిసిడి వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ మంత్రి వర్గానికి రాష్ట్ర నేతలకు మాన్యులో మందకృష్ణ మాదిగ వారు ప్రత్యేకంగా కృతజ్ఞాభినందనలు తెలియజేశారు



# పలు ప్రభుత్వ విద్యాలయాల్లో మహిళా దినోత్సవ నిర్వహణ.







**కేసముద్రం, మార్చి 07 పల్లె వెలుగు** శుక్రవారం మండలం లోని పలు ప్రభుత్వ విద్యాలయాలు, డిగ్రీ కళాశాలలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అధ్యాపకురాళ్లను ఘనంగా సన్మానించారు. కల్వల ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏకాంబరం, కల్వల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డి.రాజు ఆదేశానుసారం మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. మహిళలు సమాజంలో, మనలో సగ భాగంగా ఉన్నారని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అనేక రంగాలలో తమ సొంత చాటుతారని, ఇప్పటికే కొంతమంది నిరూపించారని, కానీ సమాజంలో నేటికీ మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉందని, కార్మిక, కర్షక రంగాలలో పనిచేస్తున్న మహిళలకు సమాన వేతనం మిథ్యగానే మిగిలిందని కల్వల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏకాంబరం కొనియాడారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆ సమాజం మాత్రమే ఆరోగ్యకరంగా ఉంటుందని, తెలిపారు. మహిళలను సముచితంగా గౌరవించాలని, మహిళల పట్ల వివక్షత లేకుండా కుటుంబ స్థాయి నుండే పిల్లలకు నేర్పించాలని, ఆడ, మగ పిల్లలను సమాన స్థాయిలో చూడాలని, సమాన అవకాశాలను కల్పించాలని పేర్కొన్నారు.

# పంటల రక్షణకు నీటి వనరుల సాధ్యాసాధ్యాలను సమీక్షించిన తహాశీల్దార్.




**కేసముద్రం, మార్చి 07 పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ మహబూబాబాద్ ఆదేశాలతో శుక్రవారం కేసముద్రం తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ దామోదర్ అధ్యక్షతన యాసంగి 2024 – 25 సంవత్సరంలో యాసంగి సీజన్ లో వేసిన మొక్కజొన్న, వరి పంటల మీద వ్యవసాయ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. కేసముద్రం తహాశీల్దార్ మాట్లాడుతూ కేసముద్రం, ఇనుగుర్తి మండలాలలో యాసింగి సీజన్లో చెరువులు, బోర్లు, బావులు, ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా సాగు చేసిన వరిపంట చిరుపొట్ట దశలో, మొక్కజొన్న పంట హార్వెస్టింగ్ స్టేజిలో ఉన్నందున, రైతు సోదరులు మండలాలలో ఉన్న అన్ని నీటి వనరులను ఉపయోగించుకొని, యాసంగి సీజన్లో వేసిన వరి పంటను పండించుకోవాలని సూచించారు. మండల వ్యవసాధికారి బి.వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మండలంలో యాసంగి 2024–25 సీజన్లో 11,385 ఎకరాలలో వరి సాగు చేసినట్లు, ఇనుగుర్తి మండలంలో 5100 ఎకరాలలో వరి సాగు అయిందని, కేసముద్రం మండలంలో మొక్కజొన్న 8250 ఎకరాలలో, ఇనుగుర్తి మండలంలో 4525 ఎకరాలలో సాగు అయిందని తెలిపారు. మొక్కజొన్న పంట ఇప్పటికే కోత దశకు వచ్చి హార్వెస్టింగ్ ప్రారంభం అయినందున, మొక్కజొన్న పంటకు వినియోగించే సాగునీరును వరి పంటకు మళ్ళించి ఈ యాసంగి సీజన్లో వేసిన వరి పంటను కాపాడుకోవాలని సూచించారు. ఇంకొక నెల రోజుల్లో వరి పంట కోతకు వస్తుంది కాబట్టి ప్రస్తుతం యాసంగి సీజన్లో ఉన్న నీటిని, కాలువల ద్వారా గాని, పైపుల ద్వారా గాని, కమతాల వారీగా మడి మడికి నీటిని ఇచ్చుకొని, ఎక్కువ నీరు వృధా కాకుండా వరి పంటను కాపాడుకోవాలని సూచించారు. ఇరిగేషన్ అధికారి రూప్ కుమార్ మాట్లాడుతూ ఈ నెలలో ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా ఈనెల 10వ తారీకు నుంచి 16వ తారీకు వరకు మొదటి విడతగా, ఈనెల 24 నుంచి 31 వరకు రెండో దఫాగా నీటి విడుదల ఉంటుందని తెలిపారు. కావున ఉన్న నీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, బావులలో, బోర్ల ద్వారా, చెరువు కింద ఉన్న నీటిని పంటకు అవసరం మేరకు మాత్రమే వినియోగించి వరి పంటను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల తహశీల్దార్ టి.దామోదర్, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, ఇరిగేషన్ అధికారి రూప్ కుమార్, నయబ్ తహశీల్దార్ ఎర్రయ్య పాల్గొన్నారు.

# మహిళ దినోత్సవ శుభాకాంక్షలు

**కార్యేషు దాసి.. కరణేశు మంత్రి.. భోజ్యేసు మాత..**
**ఇలా సమస్తం నీవే ఓ మాతృ మూర్తి**
**-నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**




**( వీరమల్ల రామన్న ములుగు ):** కార్యేషు దాసి.. కరణేశు మంత్రి.. భోజ్యేసు మాత.. ఇలా సమస్తం నీవే, ఓ మాతృ మూర్తి.. ఈ మహిళా దినోత్సవం సందర్భంగా మీ కిడ మా వందనం!! "అమ్మను పూజించు.. భార్యను ప్రేమించు.. సోదరిని, కూతురుని దీవించు.. ముఖ్యంగా మహిళలను గౌరవించు' మహిళా దినోత్సవం గురించి తెలుసుకుందాం.

మార్చి 8 ఒక చారిత్రాత్మక ప్రాధాన్యత గల రోజు. పదిగంటల పనిదినాలకోసం, పురుషులతో సమానమైన వేతనాలకోసం పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైంది. ఇందులో 5000 మంది పాల్గొన్నారు. ఇతర ప్రాంతాలకు విస్తరించింది. చివరకు 1857 మార్చి 8వ తేదీన ఈ సమ్మె విజయవంతమైంది. అందుకే ఆరోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. ఇంతటి ప్రాధాన్యతల గల 6వ తేదీ ముంగిట్లో... మార్కెట్ యుగంలో మహిళ స్థితిగతులను పరిశీలిద్దాం. అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి ఎనిమిదవ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. దేశ, జాతి, భాష, రాజ్యం, సాంస్కతిక భేదభావాలకు తావు లేకుండా మహిళలందరూ ఒరచోట చేరి ఉత్సవాన్ని ఘనంగా చేసుకుంటారు. చరిత్రము అనుసరించి సాధికారత సాధన దిశగా మహిళలు పోరాటానికి అంకురార్పణ చేశారు. ప్రాచీన గ్రీకు రాజ్యంలో లీసిస్ట్రాబా పేరు గల మహిళ ఫ్రెంచి విప్లవం ద్వారా యుద్ధానికి ముగింపు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. పార్శీ మహిళలతో కూడిన సమూహం ఒకటి ఇదే రోజు వెర్సెల్స్లో ఒక ఊరేగింపును నిర్వహించింది. యుద్ధం కారణంగా మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న అత్యాచారాలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ వారు ఊరేగింపు జరిపారు. 1909 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో అమెరికాలో మహిళా దినోత్సవం జరిగింది. 1910 సంవత్సరంలో కొపెన్హెగన్లో సోషలిస్ట్ ఇంటర్నేషనల్ ద్వారా మహిళా దినోత్సవం ఆవిర్భవించింది. 1911 సంవత్సరంలో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ మరియు స్విట్జర్లాండ్ దేశాల్లో లక్షలాదిగా మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. మతాధికారం, ప్రభుత్వ ఉద్యోగాల్లో తగు ప్రాధాన్యత, కార్యక్షేత్రంలో వివక్ష నిర్మూలన తదితర డిమాండ్ల సాధనకు మహిళలు ఈ ర్యాలీలో పాలు పంచుకున్నారు. 1913–14 మధ్య కాలంలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో శాంతిని స్థాపించాలని కోరుతూ ఫిబ్రవరి మాసాపు చివరి ఆదివారం నాడు రష్యా దేశపు మహిళలు మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఐరోపా అంతటా యుద్ధ వ్యతిరేక ఆందోళన కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. 1917 సంవత్సరం వరకు జరిగిన ప్రపంచ యుద్ధం లో రష్యాకు చెందిన రెండు లక్షలకు పైగా సైనికులు మరణించారు. ఆహారు మరియు శాంతిని కోరుతూ ఇదే రోజున రష్యా మహిళలు హర్తాళ్ కార్యక్రముల చేపట్టారు. తమ ఉద్యమాలు, పోరాటాలతో రష్యా మహిళలు ఓటు హక్కును సాధించుకున్నారు. మహిళలు సాధించిన విజయాలకు చిహ్నంగా సాధికారతను పొందే క్రమంలో ప్రతి యేటా మార్చి ఎనిమిదవతేదీన విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. మహిళాసంరక్షణలోభారతీయచట్టాలు: స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు, వారి హర్యులను పరిరక్షించేందురు గడచిన దశాబ్ద కాలంగా భారీ సంఖ్యలో చట్టాలు రూపుదిద్దుకున్నాయి. అయితే ఈ చట్టాలు సక్రమంగా అమలుకు నోచుకుని ఉన్నట్లయితే భారత దేశంలో మహిళల పట్ల వివక్ష మరియు అత్యాచారాలు ఈ సరికే ముగిసిపోయి ఉండేవి. కానీ పురుషాధ్యికత విశృంఖలమైన పరిస్థితులు ఈ అద్భుతం ఆవిష్కరణకు అడ్డుపడ్డాయి. అయితే ప్రస్తుతం పూర్తి స్థాయిలో కాకపోయినా కొంత మేరకు ఈ చట్టాలు అమలుకు నోచుకుంటున్నాయి. భారతదేశంలో స్త్రీలను కాచుకోవడంలో చట్టాలను మించినవి మరేవీ కానరావు, భారతీయ సంవిధానంలోని ప్రతి అంశం కూడా మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తూ రూపుదిద్దుకుంది. ఈ విషయమై మహిళలు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. సంవిధానంలోని 14వ అధ్యాయం ద్వారా సమన్యాయం, అధ్యాయం 15 (3) లో జాతి, ధర్మం, లింగం మరియు జన్మస్థానం తదితరాలను అనుసరించి భేదభావం చూపరాదు. అధ్యాయం 16 (1) ని అనుసరించి లోక సేవలో బేధభావం లేకుండా సమానత్వం, అధ్యాయం 19 (1) లో సమాన రూపంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, స్త్రీ మరియు పురుషులను ప్రాణ, దేహపరమైన స్వాధీనం చేసుకోవడంతో వంచించిరాదని 'అధ్యాయం 21 తెలుపుతుంది. ఆధ్యాయాలు 23–24 లలో శోషణకు విరుద్ధంగా సమాప రూపంలో అధికార ప్రాప్తి, అధ్యాయాలు 25–28 లలో స్త్రీపురుషులివురికి సమాన రూపంలో ధార్మిక స్వతంత్రత ప్రాప్తి, అధ్యాయాలు 29–30 ల ద్వారా విద్య మరియు సాంస్కృతిక అధికారం సంప్రాప్తించింది. అధ్యాయం 32లో సంవిధానపు సేవలపై అధికారం, అధ్యాయం 39 (ఘ) ను అనుసరించి స్త్రీలు పురుషులు వేసే సమానమైన పనికి సమవేతనాన్ని పొందే హక్కు అధ్యాయం 40లో పంచాయతీ రాజ్ వ్యవస్థ 73 మరియు 74 అధికరణాలను అనుసరించి ఆరక్షణ యొక్క వ్యవస్థ, అధ్యాయం 43 ద్వారా పని లేమి, వృద్ధాప్యం, అనారోగ్యం తదితర అసహాయ స్థితిలో సహాయాన్ని పొందే అధికారం, అధ్యాయం 42లో మహిళా శిశు సంక్షేమ ప్రాప్తి, అధ్యాయం 33. (క) లో పొందుపరిచిన 84వ అధికరణ ద్వారా లోక్ సభలో మహిళలకు తగు ప్రాధాన్యత, ఆధ్యాయం 392 (01) లోని 84వ అధికరణాన్ని అనువరించి రాష్ట్రాల్లోని శాసనసభల్లో మహిళలకు తగు ప్రాధాన్యత సంప్రాప్తించాయి.

చట్టం ఇలా ఇంటోంది' కార్యక్షేత్రంలో స్త్రీపురుషులకు సమానమైన వేతనాన్ని ఇవ్వాలి..లి మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు మరియు స్నానాల గదులు ఏర్పాటు చేయాలి. లి ఏ మహిళను కూడా దాస్యభావంతో చూడరాదు. బలాత్కారం నుంచి బయటపడేందుకు అవసరమైతే సదరు పురుషుని హత్య చేసే అధికారం మహిళకు ఉంది. వివాహితురాలైన హిందూ మహిళకు తన ధనంపై సర్వాధికారాలు ఉంటాయి. తన ధనాన్ని ఏ విధంగానైనా ఖర్చు పెట్టుకునే అధికారం ఆమెకు ఉంటుంది. వరకట్నం తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టవిరుద్ధం.

# ములుగు జిల్లా విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి : డి. ఈ. సదానందం

**ములుగు జిల్లా న్యూస్ మార్చి 7 పల్లె వెలుగు** ములుగు జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా తేదీ 08.03.2025 శనివారం రోజున ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ఈ క్రింద పేర్కొన్న 33/11 కెవి ఉపకేంద్రములలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున ములుగు, పత్తిపల్లి, మల్లంపల్లి, రామచంద్రాపూర్, పసర, గోవిందారావుపేట వెంకటాపూర్, వెళ్లపల్లి, తాడ్వాయి ,మేడారం, ఏటూరునాగారం, కమలాపూర్, కన్నాయిగూడెం, వాజేడు, మంగపేట, రాజుపేట, అలుబాక, మల్లూర్ మరియు నూగుర్ .వెంకటపురం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా డివిజనల్ ఇంజనీర్ సదానందం ప్రకటనలో తెలియజేశారు.

# సైక్లింగ్ క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేసిన బాదం ప్రవీణ్ .




**ములుగు జిల్లా ప్రతినిది, (పల్లె వెలుగుమార్చి 7** హైదరాబాద్ లో ఈ నెల 8వ తేది న జరుగనున్న సైక్లింగ్ రాష్ట్రస్థాయి క్రీడలకు నేడు ములుగు జిల్లా నుంచి వెళ్తున్న 24 మంది సైక్లింగ్ క్రీడాకారులకు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ రూ 10,000 వేల విలువ చేసే టీ షర్టులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ములుగు జిల్లా సైకిల్ క్రీడాకారులకు ఆయన సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించిన ములుగు జిల్లా క్రీడాకారులకు తన వంతుగా సైక్లింగ్ పోటీలకు ఉపయోగించే సైకిల్ ను బహుమతిగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డి వైస్ ఓ తుల రవీందర్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ నాయక్, రైస్ మిల్లర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఎలగందుల మోహన్, క్రీడాకారులు పాల్గొన్నారు.




# టెన్త్ విద్యార్థులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం




ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 6.49 లక్షలమంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం 3,450 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులు ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి, అక్కడి నుంచి తిరిగి ఇంటికి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చంటూ ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ బస్సుల్లో హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు.

# మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం

మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. తీగల కృష్ణారెడ్డి మనవడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. హైదరాబాద్ నగర శివార్లలోని గొల్లపల్లి కలాన్ వద్ద అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన కనిష్క్ రెడ్డిని అటుగా వెళుతున్న వారు ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమించి కనిష్క్ రెడ్డి మృతి చెందాడు. కనిష్క్ రెడ్డి మరణంతో అతడి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కనిష్క్ రెడ్డి తల్లి తీగల సునరిత రెడ్డి మూసారాం బాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్.

# ములుగు జిల్లా కేంద్రంలో శాంతియుత భారీ డప్పుల మహా కళా ప్రదర్శన

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో**
**మంత్రివర్గంలో ఇద్దరి మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వాలి**
**,ఇరుగు పైడి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు**
**మడి పెల్లి శ్యాం బాబు మాదిగ ఎం ఎస్ పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు**

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 7, (పల్లె వెలుగ** ములుగు జిల్లా కేంద్రంలోని ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో...సామాజిక ఉద్యమాల పితామహుడు మహాజన సూర్యుడు దండోరా దళపతి పద్మశ్రీ గౌరవ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకులి. శాంతియుత డప్పుల మహాకళ ప్రదర్శనలి ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమం జిల్లా ఆసుపత్రి నుంచి బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరగగా...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా......

లిఎంఎస్పీ పార్టీ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ, ఎంఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శాంబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై సంయుక్త పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రూపంగా పంపించిన గౌరవనీయులు శమీ మక్తర్ రిపోర్టును పునర్ సమీక్షించుకోవాలని శాస్త్రీయ బద్ధంగా ఎస్సీ వర్గీకరణ జనాభా దామాషిక ప్రకారము ఎస్సీలను ఏ బి సి డి లుగా విభజిస్తేనే సామాజిక న్యాయం దక్కుతుందని అట్టడుగు వర్గాల్లో ఉన్న ఉప కులాలకు న్యాయం దక్కుతుందని, 15 లక్షల జనాభా ఉన్నవారికి ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తే 32 లక్షల పైచిలుకు జనాభా ఉన్నటువంటి వారికి తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించడం అనేది సామాజిక న్యాయం పేరుతో అణిచి వేస్తున్నట్టుగా దారి తీస్తుందని, ఎస్సీలను ఏబిసిడిలుగా నాలుగు విభాగాలుగా వర్గీకరించి 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని భావిస్తునామన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగ

పడదల సతీష్ మాదిగ

ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా నాయకులు

ఎం ఎస్ ఎఫ్ ములుగు జిల్లా నాయకులు గడ్డం ప్రవీణ్ మాదిగ

ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు రొంటాల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ ఎంఎస్పి పార్టీ ములుగు మండల అధ్యక్షుడు దూడపాక రాజు మాదిగ గోవిందరావుపేట మండల అధ్యక్షులు పసుల భద్రయ్య మాదిగ ఏటూరు నాగారం మండల అధ్యక్షులు ఏం పెల్లి జాషు మాదిగ నరేష్ మాదిగ దొమ్మటి రమేష్ మాదిగ ఎంఎస్పి పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు నూగురు వెంకటాపూర్ మండల అధ్యక్షులు తోకల శివ

ఎమ్మెస్పీ పార్టీ కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ సుందర్ మాదిగ మాదిగ చెన్న మల్లయ్య మాదిగ ఆతుకూరి నరేష్ మాదిగ వాజేడు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com